అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 26-11- 2026 సంపుటి : 6 సంచిక : 277 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

భారత్‌పై 17 శాతం సుంకాలు..

14 దేశాలకు ట్రంప్ సర్కారు కొత్త షాక్..



2లో

- ప్రజలపై అదనపు పన్నుల భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచాలి
- ప్రభుత్వ శాఖల్లో ఆదాయ వృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- నవంబర్ 23 నాటికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.74,342 కోట్లు
- గత ఏడాదితో పోలిస్తే 18.7 శాతం ఆదాయ వృద్ధి నమోదు
- వార్షిక ఆదాయ లక్ష్యంలో ఇప్పటికే 58 శాతం సాధన
- 2027 మార్చి నాటికి వ్యవస్థల్లో 100 శాతం మెరుగుదల లక్ష్యం
- ఆదాయ లీకేజీల నివారణకు సావరిన్ ఏఐ స్టాక్ వినియోగం
- డేటా లేక్ ద్వారా శాఖల సమాచార విశ్లేషణకు చర్యలు

అమెరికా ,**అభ్యుదయం** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పలు దేశాలకు షాకిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. భారత్, చైనా సహా 14 దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు ప్రకటించింది. - మిగతా 2లో

జగ్గారెడ్డి కుమారుడు భరత్ పెండ్లి వేడుకకు హాజరైన మంత్రి ఉత్తమ్ దంపతులు

2లో



- భరత్‌కు ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి
- జగ్గారెడ్డి కుమారుడు భరత్ వివాహ వేడుకకు మంత్రి ఉత్తమ్ దంపతులు
- నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఉత్తమ్ దంపతులు
- భరత్ నూతన జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్ష
- కుటుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి దంపతులు

23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

- 4 మేయర్, 19 చైర్‌పర్సన్ పదవులకు 170 మంది అభ్యర్థులు పోటీ
- పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం
- నాలుగు మేయర్, 19 చైర్‌పర్సన్ పదవులకు 170 మంది అభ్యర్థులు పోటీ
- 1,010 వార్డు స్థానాల్లో 41 ఏకగ్రీవం.. 964 స్థానాలకు పోలింగ్
- వార్డు సభ్యుల పదవుల కోసం బరిలో 2,968 మంది అభ్యర్థులు
- మొత్తం 24.98 లక్షల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధం

పేజీ 2లో



అమరావతి, **అభ్యుదయం**

రాష్ట్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న 23 పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఇందులో 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఈ ఎన్నికల్లో 4 మేయర్, 19 చైర్‌పర్సన్ పదవులకు మొత్తం 170 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదేవిధంగా మొత్తం 1,010 వార్డు సభ్యుల స్థానాలకు గాను 41 స్థానాలు ఏకగ్రీవం కాగా, మరో 5 స్థానాల్లో పోటీ లేకుండా



నేడు నాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

- రేపు నాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- అచ్చంపేటలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ ప్రారంభం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మద్దిమడుగు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- అచ్చంపేట సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

తెలంగాణలో మహిళలు, చిన్నారుల్లో ఆందోళనకరంగా రక్తహీనత సమస్య

సమతుల్య పోషకాహారంతో రక్తహీనతను అధిగమించవచ్చని నిపుణుల సూచన

- 15--49 ఏళ్ల మహిళల్లో 54 శాతం మందికి అనీమియా
- ఐదేళ్లలోపు చిన్నారుల్లో 47.4 శాతం మందికి రక్తహీనత
- ఐసీఎంఆర్--నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సర్వేలో వెల్లడి
- 'సంపద--2023--25' జాతీయ సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి
- దేశవ్యాప్తంగా విటమిన్ బి12 లోపం తీవ్రంగా ఉన్నట్లు గుర్తింపు
- పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం
- రక్తహీనతను తొలిదశలోనే గుర్తించి నియంత్రించాలి



హైదరాబాద్ **అభ్యుదయం**: హైదరాబాద్ లోని ఐసీఎంఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నిర్వహించిన 'సంపద - 2023--25' జాతీయ సర్వేలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కీలక వివరాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 15 - 49 ఏళ్ల వయసు గల మహిళల్లో 54 శాతం మందికి, 1-5 ఏళ్ల చిన్నారుల్లో 47.4 శాతం మందికి రక్తహీనత (అనీమియా) ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా విటమిన్ బి12 లోపం తీవ్రంగా ఉందని సర్వే స్పష్టం చేసింది. రక్తహీనతను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన పోషకాహారం ద్వారా కట్టడి చేసే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



మహిళ మృతి వెనుక మిస్టరీ కాదు.. మర్డర్



2లో

-మరుసటి రోజే పోస్టుమార్టం, ఖననం ఎలా జరిగిపోయాయి?
-అనామక శవం అంటూ తప్పించుకోలేరు
-భూమన

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో బోర్లు ఏర్పాటు చేయాలి

2లో

-ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకుల వినతి
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నీటి సమస్య పరిష్కరించాలి
- నాలుగు బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలి
- వాంబే కాలనీ, దేవేందర్ నగర్, క్రైసర్ నగర్‌లో నీటి ఎద్దడి
- నీటి సమస్యలతో ఇబ్బందులు





అదైర్య పడొద్దు.. అండగా ఉంటా..

- జశ్వంత్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన కేటీఆర్
- మెరుగైన వైద్యం చేయిస్తామని భరోసా
- రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి కేటీఆర్ భరోసా
- జశ్వంత్ ఆరోగ్య పరిస్థితిపై ఫోన్‌లో ఆరా
- మెరుగైన వైద్యం అందిస్తామని హామీ
- హైదరాబాద్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించాలని సూచన

2లో

ఈ ద్రోహాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు..

రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం



ఏపీ అక్రమ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎందుకు గళమెత్తలేదు? తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నాడు ఢిల్లీ వేదికగా జరిగిన సమావేశంలో గోదావరి జలాలను తరలించే బనకచర్ల ప్రాజెక్టుపై నిలదీయకుండా జలద్రోహం చేశారని.. నేడు హైదరాబాద్ వేదికగా జరిగిన కేఆర్ఎంబీ సమావేశంలో కృష్ణా జలాలను తరలించే పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును ప్రశ్నించకుండా మరోసారి జలద్రోహానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బనకచర్ల.. నేడు పల్నాడు! ప్రాజెక్టులు మారుతున్నాయి.. వేదికలు మారుతున్నాయి.. కానీ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టే రేవంత్ రెడ్డి వైఖరి మాత్రం మారడం లేదని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రే ఏపీకి లొంగిపోయి, ఆ రాష్ట్ర ప్రయోజనాలకు సహకరిస్తుంటే తెలంగాణ ప్రయోజనాలకు రక్షణ ఎవరు? మేధావులు, తెలంగాణవాదులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కేఆర్ఎంబీ సమావేశంలో పల్నాడు ప్రాజెక్టు ప్రస్తావనే రాలేదని ఏపీ ఇంజనీర్లే చెబుతుంటే.. సమావేశంలో పల్నాడు ప్రాజెక్టుపై చర్చించామని గొప్పగా ప్రచారం చేసుకున్న వారు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నాడైనా నేడైనా నీళ్ల విషయంలో తెలంగాణకు తీరని ద్రోహం చేసింది, చేస్తున్నది కాంగ్రెసే అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి.. నీ అసలు రంగు బయటపడింది. నీ నిజస్వరూపం బట్టబయలైంది. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి నువ్వు చేస్తున్నది చారిత్రక ద్రోహం. ఈ ద్రోహాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించదని అన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో బోర్లు ఏర్పాటు చేయాలి



ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నాలుగు బోర్లను డ్రిల్లింగ్ చేయించి నీటి సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు విజ్ఞప్తి చేశారు.

కుత్బుల్లాపూర్ నవంబర్25జగద్గిరిగుట్ట వాంబే కాలనీతో పాటు మహదేవపురం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్, కైసర్ నగర్ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నీటి సమస్య పరిష్కారానికి నాలుగు బోర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్ ఈ మేరకు ఎంపీకి వినతి సమర్పించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు నీటి సమస్యలతో

23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది. మిగిలిన 964 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ స్థానాలకు మొత్తం 2,968 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

24.98 లక్షల మంది ఓటర్లు: 23 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం 24,98,312 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 12,04,819 మంది పురుషులు, 12,93,084 మంది మహిళలు, 409 మంది ఇతర ఓటర్లు ఉన్నారు.

2,801 పోలింగ్ కేంద్రాల గుర్తింపు: ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులు, రూట్ అధికారులను నియమించినట్లు కమిషనర్ తెలిపారు. మొత్తం 2,801 పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, 2,698 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. వీటిలో 819 కేంద్రాలను సెన్సిటివ్‌గా, 597 కేంద్రాలను హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించి, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు 5,602 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాట్లు: పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 23 కౌంటింగ్ కేంద్రాలు, 115 కౌంటింగ్ హాళ్లు, 842 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

నిత్యావసరాల ధరల భారం
ప్రజలపై పడకూడదు

అమరావతి, నిత్యావసర వస్తువుల ధరల భారం సామాన్య ప్రజలపై ఏమాత్రం పడకూడదని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలకు ఊరట కలగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వినియోగదారుడిని ఆదుకోవడమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు. సచివాలయంలో బుధవారం నిత్యావసరాల ధరల నియంత్రణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రానున్న ఏడాదిన్నర పాటు నిరంతరం మార్కెట్ ధరలను, ద్రవ్యోల్బణాన్ని బేరీజు వేస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ధరల నియంత్రణ చర్యలతో మార్కెట్‌లో సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. గత నెలతో పోలిస్తే రాష్ట్రంలో నాలుగు వెరైటీల బియ్యం ధరలు 8 నుంచి 18 శాతం వరకు తగ్గాయని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో జై శ్రీరామ్ బియ్యం కిలో రూ.79--82, హెచ్ ఎంటీ/ఆర్ఎన్ఆర్ రూ.72--76, బీపీటీ రూ.64--66, సాధారణ బియ్యం రూ.46--48కు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. బియ్యం విక్రయాల విషయంలో ప్రభుత్వం ధరల పట్టికను ప్రకటించడంతోపాటు... బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా బియ్యం నిల్వలపై నిరంతర నిఘా పెట్టామని అధికారులు తెలిపారు. అలాగే ఉల్లి ధర 28 శాతం మేర తగ్గిందని చెప్పారు. పామాయిల్ ధరలు కూడా 5 శాతం తగ్గి లీటరు రూ.145కు చేరిందని అధికారులు వెల్లడించారు. అయితే కందిపప్పు ధరల్లో ఇంకా పెరుగుదల కన్పిస్తోందని చెప్పారు. రేషన్ ద్వారా కందిపప్పు... పామాయిల్‌ను ఎప్పటి నుంచి సరఫరా చేస్తారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. రేషన్ దుకాణాల ద్వారా అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలపడంతో... జాప్యం కావడానికి వీల్లేదని... డిసెంబర్ మొదటి వారం నుంచి రేషన్ దుకాణాల ద్వారా కిలో రూ.100కే వినియోగదారులకు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే టెండర్ల ద్వారా సేకరించిన ఫోర్టిఫైడ్ పామాయిల్‌ను డిసెంబర్ మొదటి వారం నుంచి రేషన్ దుకాణాల్లో లీటరు రూ.125కే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఇక కందిపప్పు ధరను ఇంకా అదుపులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి కేటాయించిన 40,300 మెట్రిక్ టన్నుల కందులను సరఫరా చేయడంతోపాటు... రాష్ట్రంలో కందిపప్పు ఉత్పత్తి, వినియోగం మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేలా కంది సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. కంది సాగు చేసే రైతులకు కనీస మద్దతు ధరను అమలు చేయాలన్నారు.

ధరణి బియ్యానికి పెరిగిన ఆదరణ: ధరణి బ్రాండ్ పేరుతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న 26 కిలోల బస్తా సూపర్-ఫైన్ బియ్యానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అధికారులు వివరించారు. మార్కెట్లో కిలో రూ.76 ఉన్న కెఎన్ఎం/ఆర్ఎన్ఆర్ బియ్యాన్ని రూ.50కే, రూ.66 ఉన్న బీపీటీ ముడి బియ్యాన్ని రూ.49కే అందిస్తుండగా ఇప్పటివరకు 2.25 లక్షల మందికి పైగా వినియోగదారులు 59,662 క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. ప్రస్తుతం 286 కేంద్రాల్లో ఈ విక్రయాలను జరుపుతున్నామని అధికారులు చెప్పారు. అయితే ఈ విక్రయ కేంద్రాలను 500 కేంద్రాలకు విస్తరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బియ్యం సహా వివిధ నిత్యావసరాలు బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను అడిగారు. అధిక ధరల విక్రయాలపై విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ బృందాలు 1,558 తనిఖీలు నిర్వహించి 1,005 కేసులు నమోదు చేయడంతో పాటు రూ.84.59 లక్షల జరిమానా వసూలైందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. టోల్‌గేట్లు, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని ఆదేశించారు.

నీటి లభ్యత ఆధారంగా పంటల ప్రణాళిక: ఎల్ నినో ప్రభావంతో వివిధ పంటల దిగుబడులపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయాలని సీఎం సూచించారు. ఉల్లి, టమాట ధరలు రానున్న రోజుల్లో మరింత తగ్గుతాయని అగ్రివాచ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు.

మహిళ మృతి వెనుక మిస్టరీ కాదు.. మర్డర్

తిరుపతి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ఇంట్లో మహిళ మృతి సాధారణ మరణం కాదని, నూటికి నూరు శాతం హత్యేనని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అనామక శవం అంటూ ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టించలేరని తేల్చిచెప్పారు. మృతదేహం ఆ ఇంట్లోకి ఎలా వచ్చింది? కేసు నమోదు చేయడంలో ఎందుకు జాప్యం జరిగింది? మరుసటి రోజే పోస్టుమార్టం, ఖననం ఎలా జరిగాయి? అనే కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందేనని తిరుపతి నగరంలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

భారత్‌పై 17 శాతం సుంకాలు..

14 దేశాలకు ట్రంప్ సర్కారు కొత్త షాక్..

కొన్ని దేశాలపై ఈ సుంకాలు20 శాతం వరకు ఉండనున్నాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం భారత్‌పై 17 శాతం, చైనాపై 20 శాతం సుంకాన్ని ప్రతిపాదించారు. అమెరికా వాణిజ్య లోటును తగ్గించడం, దేశీయ పరిశ్రమలను రక్షించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది (ఖూ ఖుతీఅటటం శీఅ ×అఒఖు).అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం ఎనిమిది నెలల పాటు నిర్వహించిన విచారణ అనంతరం ఈ ప్రతిపాదనలు వెల్లడించింది. భారత్‌తో పాటు చైనా, యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియా సహా మొత్తం 14 వాణిజ్య భాగస్వామ్య దేశాలను ఇందులో చేర్చారు. భారత్‌పై 17 శాతం, చైనా, వియత్నాంపై 20 శాతం వరకు సుంకాలు ఉండనున్నాయి. ఇతర దేశాలపై 10 నుంచి 18 శాతం మధ్య ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ సుంకాలు ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ, విచారణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోనున్నారు ఈ ప్రతిపాదనలోని 14 దేశాలు తమ పారిశ్రామిక రంగాలకు అధికంగా సబ్సిడీలు అందించడం, మార్కెట్ డిమాండ్‌కు మించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం వల్ల అమెరికా కంపెనీలకు నష్టం కలుగుతోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది (17ూవతీఎవత్ ఖుతీఅటట శీఅ ×అఒఖు). అయితే అన్ని ఉత్పత్తులపై ఒకే విధంగా ఈ సుంకాలు వర్తించవు. నిర్దిష్ట ఉత్పత్తులకు మాత్రమే ప్రతిపాదిత సుంకాలు వర్తిస్తాయని అమెరికా అధికారులు స్పష్టం చేశారు

జగ్గారెడ్డి కుమారుడు భరత్ పెండ్లి వేడుకకు
హాజరైన మంత్రి ఉత్తమ్ దంపతులు

సంగారెడ్డి: మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమారుడు భరత్ పెండ్లి వేడుకలో రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జీవితంలోకి అడుగుపెట్టనున్న భరత్‌ను ఆశీర్వదించి, ఆయనకు మరియు కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.భరత్ భవిష్యత్తు సంతోషంగా, సుఖసంతోషా లతో నిండాలని, నూతన జీవితంలో అన్ని విధాలా అభివృద్ధి సాధిం చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలో పాల్గొని తమ శు భాకాంక్షలు తెలియజేశారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 : 'అధైర్య పడవద్దు.. అండగా ఉంటా..' అని సిద్దిపేటలో దవాఖానలో చికిత్స పొందుతున్న ముస్తాబాద్ మండలం బంధనకల్ చెందిన యువకుడు జశ్వంత్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ నెల 23 న రాత్రి ముస్తాబాద్ మండలం వెంకయ్య కుంట శివారులో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముస్తాబాద్ మండలం బంధనకల్ కు చెందిన యువకులు మణికుమార్ అలియాస్ మహేందర్ రెడ్డి (25) సంఘటన స్థలంలో మృతి చెందగా, జశ్వంత్ సిద్దిపేటలోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఎర్రబెల్లిలోని కేసీఆర్ నివాసంలో పనిచేస్తున్న మణికుమార్ మృతి చెందగా, కేసీఆర్తో సహా కేటీఆర్ కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం అంత్యక్రియలకు మాజీ ఎంపీలు సంతోష్ కుమార్, కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత సిబ్బంది హాజరై పాడేమోసి వారి కుటుంబానికి కేసీఆర్ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జశ్వంత్ ఆరోగ్య పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆరా తీశారు. సర్పంచ్ నరేష్ ఫోన్ నుంచి రోడ్డు ప్రమాద బాధితుడి తండ్రితో మాట్లాడారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించాలని, తొందరగా కోలుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

ప్రజలపై అదనపు పన్నుల భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచాలి

ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖలన్నీ ప్రత్యేక ఏఐ స్టాక్ ద్వారా ఆదాయాలను మెరుగు పర్చుకోవాలని స్పష్టం చేశారు. సమన్వయంతో డేటా లేక్ ద్వారా సమాచారాన్ని విశ్లేషించి ఎక్కడా రెవెన్యూ లీకేజీలు లేకుండా చూడాలన్నారు. 2027 మార్చి నాటికి వంద శాతం వ్యవస్థల్లో మెరుగుదల చూపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, పురపాలక, పంచాయితీరాజ్, అటవీశాఖల లాంటి ఆదాయార్జన శాఖలు సాంకేతికతను అమలు చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు వివిధ శాఖల్లో నమోదైన వృద్ధిని నమోదు చేయాలన్నారు. భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తదితర అంశాలపై అధ్యయనం చేయాలని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించారు. మద్యం తయారీ నుంచి విక్రయం వరకూ ట్రాకింగ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాహనాల లోడ్, ఇ-వేబిల్స్ సహా వివిధ అంశాలపై రవాణా శాఖ ఎలక్ట్రానిక్ విధానంలో పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

వార్షిక లక్ష్యంలో ఇప్పటికే సమకూరిన 58 శాతం ఆదాయం: 2026--27 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 23 నాటికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.74,342 కోట్లకు చేరిందని అధికారులు సమీక్షలో వివరించారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.62,604 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి రూ.11,738 కోట్లు పెరిగి 18.7 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. రూ.1,27,506 కోట్ల వార్షిక లక్ష్యంలో నవంబర్ 23 నాటికి 58 శాతం సాధించినట్లు వెల్లడించారు. సమీక్షలో వివిధ శాఖల ఆదాయాలపై అధికారులు వివరిస్తూ పన్ను ఆదాయం గత ఏడాది ఇదే కాలంలో రూ.53,692 కోట్లు కాగా, ఈ ఏడాది రూ.63,796 కోట్లకు చేరిందని... పన్నుల ద్వారా రూ.10,104 కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని... పన్ను ఆదాయంలో 18.8 శాతం, పన్నేతర ఆదాయంలో 31.3 శాతం వృద్ధి నమోదైందని వివరించారు. వాణిజ్య పన్నుల ఆదాయం 18.3 శాతం వృద్ధితో రూ.5,917 కోట్లు పెరిగి రూ.38,241 కోట్లకు చేరిందని అధికారులు తెలిపారు. ఇందులో జీఎస్టీ ఆదాయం 18.1 శాతం వృద్ధితో రూ.3,694 కోట్లు పెరిగి రూ.24,073 కోట్లకు చేరిందని వెల్లడించారు. రూ.20,083 కోట్లకు చేరిందని, గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే రూ.3,287 కోట్లు అదనంగా రావడంతో 19.6 శాతం వృద్ధి నమోదైందని వివరించారు.

నేడు నాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

నాగర్‌కర్నూల్ నవంబర్25(ప్రజాయుద్ధనౌక): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం (నవంబర్ 26) నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. అచ్చంపేటలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. అలాగే మద్దిమడుగు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం.
ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు సభా ప్రాంగణం, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నారు. అచ్చంపేట సభలో సీఎం పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

చంద్రబాబు ఆస్తుల లెక్కలూ రాయాలి: నాగార్జున యాదవ్



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రామోజీరావు కుటుంబం విషప్రచారం చేయడం పరిపాటిగా మారిందని పార్టీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లిలోని తన ఇంటికి వస్తే 'ఈనాడు'కు ఎందుకంత ఉలికిపాటు అని నిలదీశారు. వైఎస్ జగన్ ప్రయాణాలపై కథనాలు రాసే 'ఈనాడు'.. చంద్రబాబు ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా ఏపీకి వచ్చిన రోజులను ఎందుకు లెక్కించలేదు అని ప్రశ్నించారు. 2019--2024 మధ్య 1840 రోజుల్లో చంద్రబాబు ఏపీలో ఉన్నది కేవలం 130 రోజులేనని తెలిపారు.

"చంద్రబాబు మరో 53 రోజులు రాజమండ్రి జైలులో ఉన్నారు. వైఎస్ జగన్ నివాసాలపై కథనాలు రాసే ముందు చంద్రబాబు ఆస్తుల లెక్కలు కూడా రాయాలి. వైఎస్ జగన్ నివాసాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నిర్మించుకున్నవి. చంద్రబాబు మాత్రం అధికారంలో ఉన్నప్పుడే ప్యాలెస్‌లు కట్టిస్తారు. కాంట్రాక్టర్లతో ఫ్రీగా ప్యాలెస్‌లు కట్టించుకోవటం చంద్రబాబుకే చెల్లింది. అమరావతిలో ఐదున్నర ఎకరాల్లో చంద్రబాబు నిర్మిస్తున్న నివాసానికి ఏ పేరు పెట్టాలి" అని ప్రశ్నించారు.

అది గిఫ్ట్ హౌస్ కాదా?

కరకట్ట నివాసం లింగమనేని ఇచ్చిన గిఫ్ట్ హౌస్ కాదా? అని నాగార్జున్ అన్నారు. "కుప్పం, హైదరాబాద్, నారావారిపల్లె, కొండాపూర్‌లో చంద్రబాబు కుటుంబ ఆస్తులపై సమాధానం చెప్పాలి. కొండాపూర్‌లో ఐదున్నర ఎకరాల భూమి లోకేశ్ పేరు మీదకు ఎలా వచ్చింది? చంద్రబాబు కుటుంబ ఆస్తుల కొనుగోళ్లు, గిఫ్ట్ డీడ్లపై పారదర్శకత ఏది? 1988లో వ్యవసాయం ద్వారా ఏడాదికి రూ.36 వేల ఆదాయం ఉందని కోర్టుకు చెప్పిన చంద్రబాబుకు ఇప్పుడు రూ.వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ సర్కార్..



కూకట్‌పల్లిలో ఈ నెల 27న జరగనున్న ట్రక్ పార్క్ భూముల వేలాన్ని కాంగ్రెస్ సర్కార్ వెంటనే రద్దు చేయాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, హుడా ట్రక్ పార్క్ బాధితులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు నిరసిస్తూ అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించగా.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకొని అరెస్ట్ చేశారని తెలిసిందే. ఈ అక్రమ అరెస్టులను బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్ చేశారు.కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన అఖిలపక్ష నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర ప్రజాప్రతినిధులను, అఖిలపక్ష నాయకులను పోలీసులతో అణచివేయాలని చూడటం సిగ్గుచేటని కేటీఆర్ మండిపడ్డారు.కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు వేలాది మంది లారీ డ్రైవర్లు, రవాణా కార్మికులు, చిరు వ్యాపారుల జీవనోపాధితో ముడిపడి ఉన్న ప్రజా ఆస్తి. నగర అవసరాలకు ఉపయోగపడాల్సిన ఈ భూములను వేలం వేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదన్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులు. వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే తప్ప, ఇష్టానుసారంగా అమ్మి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించడం కాదన్నారు.ఈ నెల 27న జరగనున్న ట్రక్ పార్క్ భూముల వేలాన్ని వెంటనే రద్దు చేయాలి. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరు. ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ అఖిలపక్షాలతో కలిసి పోరాటం కొనసాగిస్తుంది. వేలం రద్దు చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు.

కాంగ్రెస్-ఎస్పీ పొత్తు..
అమేథీ, రాయ్‌బరేలీతో అసలు సమస్య..



ఉత్తరప్రదేశ్,. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మధ్య సీట్ల పంపకం రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భావిస్తున్న ఈ రెండు పార్టీలు సీట్ల విషయంలో మాత్రం ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నాయి. ఇప్పటికే సహరాన్‌పూర్ నియోజకవర్గాల విషయంలో ఇరు పార్టీల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఇక అమేథీ, రాయ్‌బరేలీ స్థానాలు ఈ పొత్తకు మరో పెద్ద సమస్యగా మారే సూచనలు కనిపిస్తున్నాయి

అమేథీ, రాయ్‌బరేలీ ప్రాంతాల్లోని మొత్తం పది అసెంబ్లీ స్థానాలపై కాంగ్రెస్ కన్నేసింది. ఈ రెండు లోక్‌సభ నియోజకవర్గాలు గాంధీ కుటుంబానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ నుంచి కాంగ్రెస్ నేత కిషోరీ లాల్ శర్మ, రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఈ రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం పది అసెంబ్లీ స్థానాలనూ తమకు కేటాయించాలని కాంగ్రెస్ కోరుతున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క స్థానంలోనూ గెలవలేదు అమేథీలోని నాలుగు స్థానాల్లో రెండింటిని, రాయ్‌బరేలీలోని ఆరు స్థానాల్లో నాలుగింటిని ఎస్పీ గెలుచుకుంది. మిగిలిన నాలుగు స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. అందుకే గత ఎన్నికల్లో తాము గెలిచిన స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించడానికి ఎస్పీ నాయకత్వం వెనుకాడుతోంది. ఈ నేపథ్యంలో రాహుల్, అఖిలేష్ యాదవ్ నేరుగా చర్చలు జరిపే అవకాశం కనబడుతోంది

కాగా, ఇప్పటికే సహరాన్‌పూర్ అసెంబ్లీ స్థానం గురించి వివాదం మొదలైంది యూపీ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎంపీ ఇమ్రాన్ మసూద్ సహరాన్‌పూర్ స్థానాన్ని ఆశించారు. అయితే పొత్తు చర్చలు కొనసాగుతుండగానే ఎస్పీ తన ఐదుగురు అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది. ఇందులో సహరాన్‌పూర్ ప్రాంతంలోని స్థానాలు కూడా ఉండటంతో కాంగ్రెస్ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమైంది. తమను సంప్రదించకుండా అభ్యర్థులను ప్రకటించడంపై కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు

ఫ్రీ బస్సు నో యూస్.. పక్క రాష్ట్రాల బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులు



జహీరాబాద్, నవంబర్ 25 : సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ఆర్టీసీ డిపో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. డ్రైవర్ల కొరత, మొరాయిస్తున్న బస్సులు, విధులకు రాని ప్రైవేటు డ్రైవర్లతో డిపో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. గత నాలుగున్నర నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. డిపో పరిధిలో మొత్తం 95 బస్సులు ఉన్నాయి. వీటిని నడపడానికి 148 మంది డ్రైవర్లు అవసరం కాగా ప్రస్తుతం 72 మంది రెగ్యులర్ డ్రైవర్లు మాత్రమే ఉన్నారు.అంటే 76 మంది డ్రైవర్ల కొరత ఉంది. దీంతో 88 బస్సులు మాత్రమే రోడ్డెక్కుతున్నాయి. మిగిలిన 7 బస్సులు డిపోలోనే నిలిచిపోయాయి. ఉన్న బస్సుల్లోనూ కొన్ని తరచూ మొరాయిస్తుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు మరింత పెరిగాయి. మరోవైపు కాంట్రాక్ట్ ప్రాతిపదికన తీసుకున్న 90 మంది ప్రైవేటు డ్రైవర్లు విధులకు సరిగా హాజరు కావడం లేదు. వచ్చిన వారు కూడా కొద్దిరోజులకే మానేస్తుండటంతో సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులు చెబుతున్నారు. డ్రైవర్ల కొరతతో ఉన్న 72 మంది డ్రైవర్లతోనే అదనపు డ్యూటీలు చేయిస్తున్నారు.

బస్టాండ్‌లోనే వేచి చూడాల్సిన పరిస్థితి

దీంతో వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అదనపు డ్యూటీలు చేయలేమని చెప్పినా అధికారుల ఆదేశాలు పాటించక తప్పడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో హైదరాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాలకు వెళ్లే మహిళలు, విద్యార్థులు, ఉద్యోగుల రద్దీ విపరీతంగా పెరిగింది. కానీ సరిపడా ఎక్స్‌ప్రెస్ బస్సులు లేకపోవడం, ఉన్నవాటిలో డీలక్స్ బస్సులు ఎక్కువగా నడపడంతో మహిళలు గంటల తరబడి బస్టాండ్‌లోనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

సరైన బస్సులు లేకపోవడంతో విసిగిపోయిన ప్రయాణికులు డబ్బులు చెల్లించి కర్ణాటక, మహారాష్ట్ర బస్సులను ఆశ్రయించి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. తెలంగాణలో ఫ్రీ బస్సు ఉండి కూడా పక్క రాష్ట్రాల బస్సులకు డబ్బులు కట్టి వెళ్లాల్సి రావడం దారుణమని మహిళా ప్రయాణికులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్ల కొరతపై ఉన్నతాధికారులకు నివేదించామని, ఉన్న డ్రైవర్లతోనే సర్దుకుని బస్సులు నడుపుతున్నామని సంబంధిత డిపో అధికారులు తెలిపారు.

ఆర్డీఎస్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

మహబూబ్ నగర్ : తుంగభద్ర నుంచి తక్షణమే చివరి తడులకు నీటిని విడుదల చేయాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్‌ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి విడుదల నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.తుంగభద్ర నుంచి నీటి విడుదల నిలిచిపోవడంతో ఆర్డీఎస్ (=ణూ) ఆనకట్టలో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోయాయని వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్డీఎస్ పరిధిలోని

12 నుంచి 22వ డిస్ట్రిబ్యూటరీ గ్రావిటీ కెనాల్స్ కింద సాగవుతున్న సుమారు 10 వేల ఎకరాలకు చివరి తడులు అందడం లేదన్నారు. తుమ్మిళ్ల లిఫ్ట్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు కూడా చివరి తడులు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.

క్షీణించిన ప్రొఫెసర్ తేజ శ్రీ ఆరోగ్యం..
ఆస్పత్రికి తరలింపు..



మహిళా ప్రొఫెసర్లను వేధిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధిత మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ ఆమరణ నిరాహార దీక్షకు దిగారని తెలిసిందే. ప్రొఫెసర్ తేజశ్రీ నిరాహార దీక్ష మూడో రోజుకు చేరింది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తుండటంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.లైంగిక వేధింపులకు పాల్పడ్డ కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. నిరాహార దీక్షలో తేజ శ్రీని బలవంతంగా అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా.. అక్కడ ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రికి తరలించారు.అల్దాస్ జానయ్య వేధింపుల అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే వీసీ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు ఆందోళన కూడా నిర్వహించగా.. మరోవైపు తేజశ్రీకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆమె తల్లి లక్ష్మీసారాంబాగ్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. తన కూతురికి న్యాయం చేయాలని.. లైంగిక వేధింపుల ఫిర్యాదుపై ఖీ×= నమోదు చేయాలని, వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

మూడో రోజుకు చేరిన ప్రొఫెసర్ తేజశ్రీ నిరాహార దీక్ష రోజురోజుకి క్షీణిస్తున్న తేజశ్రీ ఆరోగ్యం.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకొని ఆమెకు న్యాయం చేయాలని కోరుతూ మూడో రోజు కూడా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న తేజశ్రీఆమెను బలవంతంగా అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా.. అక్కడ ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రికి తరలింపు

పాకిస్తానీ నటీనటులను వెంటాడుతున్న ఆపరేషన్ బొమ్మాళీ

ఇండియా- పాక్ బార్డర్ తీవ్రవాదం ఆర్టిస్టుల జీవితాలతో ఎలా ఆటలాడుకుంటుందో అర్థం చేసుకోవడానికి ఇది చాలు. ఆపరేషన్ సింధూర్ పర్యవసానం ఇప్పటికీ నటీనటులను ఆడుకుంటోంది. ఆ సమయంలో భారతీయుల భావోద్వేగాల గురించి చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ప్రతిభను బాలీవుడ్ లాంటి చోట బ్యాన్ చేయడం సంచలనంగా మారింది. పాక్ నటీనటులకు ఎలాంటి మద్దతు లేకుండా యూనియన్లు అడ్డుకుంటున్నాయి. ఈ పర్యవసానం ఆర్టిస్టులకు పెను శాపంగా మారింది. ూశ్రీంశీ =ష్ణ - దేశంలోనే తొలిసారి...వాళ్లకు రక్షణగా కూటమి చట్టం పాక్ నటీనటులను ఎంపిక చేసుకున్న హిందీ నిర్మాతలకు కూడా తాఖీదులు జారీ చేయడం సంచలనంగా మారింది. ఆ తర్వాత కూడా ఇప్పటికీ పరిస్థితులు మెరుగుపడలేదు. తాజాగా ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐసిడబ్ల్యూఏ) ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ.. నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో పాకిస్తానీ వెబ్ సిరీస్ -జో బచాయే హైన్ సంగ్ సమైత్ లో- విడుదలను తక్షణమే నిషేధించాలని డిమాండ్ చేసింది. ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్, హనియా ఆమిర్, సనమ్ సయీద్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ 2026 డిసెంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. పాకిస్తాన్‌కు చెందిన సినిమాలు, సిరీస్‌లు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు సహా ఏ వినోద కంటెంట్‌నూ భారత వేదికలపై ప్రదర్శించకుండా కఠిన శిక్షలతో కూడిన శాశ్వత చట్టం తీసుకురావాలని కూడా ఆ సంస్థ కోరింది. నవంబర్ 24 తేదీతో కూడిన రెండు పేజీల ఈ లేఖపై ఏఐసిడబ్ల్యూఏ అధ్యక్షుడు సురేష్ శ్యామ్‌లాల్ గుప్తా సంతకం చేయగా... కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్ ఇండియాకు కూడా కాపీలను పంపారు.

లక్షల్లో దండుకుంటున్న

న్యాక్ ఇంజనీర్

● సర్కిల్ 48 సిఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ అండదండలతో అక్రమ నిర్మాణాల దగ్గర భారీగా వసూళ్లకు పాల్పడుతున్న న్యాక్ ఇంజనీర్.

● సదర్ న్యాక్ ఇంజనీర్ కు నాలుగు నెలల క్రితమే బదిలీ ఉత్తర్వులు వచ్చినా, ఉత్తర్వులను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లకు డిప్యూటీ కమిషనర్ ఉపయోగించుకుంటున్నాడని పలు ఆరోపణలు.

● మియాపూర్ సర్కిల్ 48లో న్యాక్ ఇంజనీర్ ఉపేందర్ వసూళ్లు వెనుక డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ పాత్ర పై ఎన్నో అనుమానాలు.

అభ్యుదయం. నవంబర్ 26. మియాపూర్ సర్కిల్ 48 లో న్యాక్ ఇంజనీర్ బరితెగింపు వసూళ్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.
బదిలీ ఉత్తర్వులు జారీ అయి నాలుగు నెలలు గడుస్తున్నా విధులు నిర్వహిస్తున్న స్థానాన్ని వీడకుండా, స్థానిక డిప్యూటీ కమిషనర్ అండదండలతో న్యాక్ ఇంజనీర్ ఉపేందర్ అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై విచారణ జరిపి వాటి వివరాలను డెమోలేషన్ స్క్వాడ్ కు అందించాల్సిన న్యాక్ ఇంజనీర్ , భవన నిర్మాణ యజమానులతో కుమ్మక్కై డిప్యూటీ కమిషనర్ సహాయంతో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల వద్ద ఉపేందర్ నేరుగా రంగంలోకి దిగి వసూళ్లకు పాల్పడుతుండగా, ఆయన సహకారంతో డీసీ శ్రీనివాస్ సైతం భారీ మొత్తంలో ముడుపులు అందుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సర్కిల్ 48 పరిధిలోని మదీనాగూడ, రామకృష్ణ నగర్‌లో ఓ భవనానికి అదనంగా మూడు స్లాబుల నిర్మాణం అక్రమంగా చేపట్టేందుకు న్యాక్ ఇంజనీర్ సహకారంతో సుమారు రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన సిబ్బంది, వాటికి అండగా నిలుస్తూ లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఈ వ్యవహారాన్ని మరింత వివాదాస్పదంగా మారుస్తున్నాయి.
మియాపూర్‌లోని లక్కీ రెస్టారెంట్ వెనుక నాలుగు భారీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్మాణాల వద్ద కూడా సర్కిల్ 48 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికే ఉపేందర్ సహకారంతో భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నారనే ప్రచారం సాగుతోంది. ఒక్కో అక్రమ నిర్మాణం వద్ద ఎంత మేరకు వసూళ్లు జరిగాయి? ఎవరి వాటా ఎంత? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సర్కిల్ 48 పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, వాటిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ఫిర్యాదులను బేఖాతరు చేస్తూ, వసూళ్ల వ్యవహారాలకు ప్రాధాన్యమిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
స్థానిక డీసీ అండతో ఉపేందర్ అక్రమ నిర్మాణదారుల వద్ద లక్షల్లో వసూలు చేసి వాటాలను పంచుకుంటున్నారా? బదిలీ ఉత్తర్వులు అమలు చేయకుండా నాలుగు నెలలుగా ఒకే చోట కొనసాగడానికి కారణమేంటి? అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ఎందుకు పట్టించుకోవడం లేదు? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి.
అక్రమ నిర్మాణాల వెనుక సాగుతున్నట్లు ఆరోపిస్తున్న ఈ వసూళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ చేపడితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మియాపూర్ సర్కిల్ 48 సిఎంసి కార్యాలయం


మదీనాగూడ మైత్రి నగర్ ఫేజ్ 3 లో అనుమతికి మించి అక్రమ నిర్మాణం




చందానగర్,వేముకుంటలో అనుమతికి మించి అదనంగా రెండు స్లాబులు నిర్మాణం



మదీనాగూడ,రామకృష్ణ నగర్ లో అనుమతికి మించి మూడు స్లాబులు.


మియాపూర్,లక్కీ రెస్టారెంట్ వెనుక అనుమతికి మించి భారీ నిర్మాణం.



ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం!..

పోలీసు, ఎన్నికల అధికారుల తీరుపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం..

నామినేషన్ల చింపివేతలు, బెదిరింపులు, అధికార దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 25, (:స్థానిక ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీసు అధికారులు, ఎన్నికల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మార్కాపురం జిల్లా కేంద్రంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూ లంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వా నికి పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులు దత్తపుత్రులుగా మారారని విమర్శించారు.ఎన్నికల్లో టీడీపీ విజయానికి కొందరు అధికారులు తమ భుజస్కందాలపై బాధ్యత తీసుకున్నట్లు వ్యవహరి స్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులను కల్పించాల్సిన అధికారులు, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమె త్తారు.నామినేషన్ల చింపివేతలు.. బెదిరింపులు.. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వైపాలెం ప్రాంతంలో నామినేషన్లు వేసిన అభ్యర్థులను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు పాల్పడుతున్నారని చంద్రశేఖర్ ఆరోపించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం, చింపివేయడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలతో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు .ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులను అడ్డుకోవడం దారుణ మన్నారు.పోలీసులపై తీవ్ర ఆరోపణలు..వైపాలెం సీఐ, త్రిపురాంతకం సీఐలు టీడీపీ క్రియాశీలక కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు.అధికార పార్టీ అభ్యర్థుల విజయానికి పోలీసు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పోలీసుల వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరిపి, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అర్ధరాత్రి అరాచకాలు.. అధికార దుర్వినియోగం.. బెదిరింపులు, నామినేషన్ పత్రాల చింపివేతలు, అభ్యర్థులను అడ్డుకోవడం, అర్ధరాత్రి వేళల్లో అరాచకాలకు పాల్పడడం వంటి ఘటనలతో ఎన్నికల వాతావరణాన్ని భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు.అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, రిగ్గింగ్‌కు ప్రయత్నాలు వంటి చర్యలను అడ్డుకోవడంలో అధికారులు విఫలమ వుతున్నారని విమర్శించారు.ఎన్నికలు పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులు భయపడకుండా ఎన్నికల్లో పాల్గొనే స్వేచ్ఛ కల్పించాలని కోరారు.



పంచాయతీ, కందుకూరు మున్సిపల్ ఎన్నికలకు భారీ పోలీస్ బందోబస్తు..

తొలి విడతలో 77 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు.. 1,89,922 మంది ఓటర్లు..

1,168 మంది పోలీసులతో భద్రత.. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ..



ప్రకాశం జిల్లా / నవంబర్ 24,:ప్రకాశం జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ, కందుకూరు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 26న జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ, కొండేపి, జరుగుమల్లి, పొన్నలూరు, మర్రిపూడి మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ ఎనిమిది మండలాల పరిధిలో మొత్తం 139 గ్రామ పంచాయతీలకు గాను 62 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 77 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా 1,396 వార్డులకు గాను 782 వార్డులు ఏకగ్రీవం కాగా, 610 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మరో నాలుగు వార్డులకు ఎన్నికలు జరగడం లేదు. 840 పోలింగ్ కేంద్రాలు.. 1.89 లక్షల మంది ఓటర్లు..ఎన్నికల నిర్వహణ కోసం 246 పోలింగ్ ప్రాంతాల్లో మొత్తం 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 35 అత్యంత సమస్యాత్మక, 73 సమస్యాత్మక, 138 సాధారణ ప్రాంతాలుగా గుర్తించారు. మొత్తం 1,89,922 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.పోలీస్ బందోబస్తు కోసం ఇద్దరు అదనపు ఎస్పీలు, నలుగురు డీఎస్పీలు, 17 మంది సీఐలు, 34 మంది ఎస్సైలతో పాటు మొత్తం 1,168 మంది పోలీస్ సిబ్బందిని 37 మార్గాల్లో నియమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా 187 మంది రౌడీషీటర్లు, 781 మంది అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు 10 కేసులు, మద్యం అక్రమాలపై 23 కేసులు, శాంతిభద్రతలకు సంబంధించిన తొమ్మిది కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆరు కేసుల్లో రూ.5,42,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

కందుకూరు మున్సిపాలిటీలోనూ కట్టుదిట్టమైన భద్రత..కందుకూరు మున్సిపాలిటీలోని 40 వార్డులకు సంబంధించి 44 పోలింగ్ ప్రాంతాల్లో 65 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.వీటిలో తొమ్మిది అత్యంత సమస్యాత్మక, 13 సమస్యాత్మక, 22 సాధారణ ప్రాంతాలుగా గుర్తించారు. మొత్తం 47,471 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.ఎన్నికల బందోబస్తు కోసం ఒక డీఎస్పీ, ముగ్గురు సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, 16 మంది ఎస్సైలతో పాటు మొత్తం 157 మంది పోలీస్ సిబ్బందిని నియమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా 34 మంది రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 45 మందిని బైండోవర్ చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీస్ బలగాలను సిద్ధంగా ఉంచారు.

విజయోత్సవ ర్యాలీలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.ఎన్నికల అనంతరం కూడా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని స్పష్టం చేశారు.విజయోత్సవాల పేరుతో ర్యాలీలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద పోస్టులు పెట్టడం వంటివి చేయరాదని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు భారతీయ పౌర భద్రతా సంహితలోని 163వ సెక్షన్‌తో పాటు పోలీసు చట్టంలోని 30వ నిబంధన అమల్లో ఉంటాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లావ్యాప్తంగా ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని ఎస్పీ వెల్లడించారు.

మార్కండేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్..

కార్తీక మాస మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు..
శివనామస్మరణతో మార్మోగిన ఆలయం..



మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 24,
కార్తీక మాస మంగళవారం సందర్భంగా మార్కాపురంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నారాయణరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేదమంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, కార్తీక మాస ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ తనిఖీలు..

బేస్తవారిపేటలో రెండు దుకాణాల పరిశీలన..- పురుగుమందుల నమూనాల సేకరణ..



మార్కాపురం / నవంబర్ 24,
రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందించడమే లక్ష్యంగా మార్కాపురం జిల్లా బేస్తవారిపేటలో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీ మంగళవారం మండలంలోని ప్రైవేటు వ్యవసాయ ఉత్పాదకాల విక్రయ దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బేస్తవారిపేటలోని భ్రమరాంబికా ట్రేడర్స్, శ్రీ అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ఆయా దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నిల్వలు, విక్రయాల వివరాలు, నిల్వల రిజిస్టర్లు, బిల్లుల పుస్తకాలు, కొనుగోలు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అదేవిధంగా రెండు దుకాణాల నుంచి పురుగుమందుల నమూనాలను సేకరించి, నాణ్యతా పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించనున్నట్లు తెలిపారు.పరీక్షల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బిల్లు లేకుండా కొనుగోళ్లు చేయొద్దు..ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీ మాట్లాడుతూ, దుకాణ యజమానులు ప్రతి విక్రయానికి తప్పనిసరిగా రైతులకు బిల్లులు జారీ చేయాలని సూచించారు.రైతులు కూడా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసిన ప్రతిసారీ రసీదు తీసుకోవాలని కోరారు.నాణ్యత కలిగిన వ్యవసాయ ఉత్పాదకాలను మాత్రమే కొనుగోలు చేయాలని, బిల్లులు పొందడం ద్వారా రైతులు తమ హక్కులను కాపాడుకోవచ్చని తెలిపారు.రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందేలా మండలంలోని దుకాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అబ్దుల్ రఫీ స్పష్టం చేశారు.

తుమ్మలచెరువులో అర్ధరాత్రి ఉద్రిక్తత.. ఎన్నికల బహిష్కరణకు గ్రామస్తుల నిర్ణయం!..

నామినేషన్లు ఉపసంహరించుకోవాలని బెదిరింపులు.. అభ్యర్థుల ఆరోపణలు..

ఎస్పీ, కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ నేత డాక్టర్ మహబూబ్ వలి..





మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 24, :మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్లు ఉపసంహరించుకోవాలని అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు అర్ధరాత్రి గ్రామంలోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారంటూ అభ్యర్థులు, గ్రామస్థులు ఆరోపించారు. ఈ పరిణామాలతో ఆగ్రహించిన గ్రామస్థులు పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకోవడం చర్చనీయాంశంగా మారింది.ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ షేక్ మహబూబ్ వలి వెల్లడించిన వివరాల ప్రకారం, సోమవారం రాత్రి 10 నుంచి 12 గంటల మధ్య 8 నుంచి 10 వాహనాల్లో వంద మందికి పైగా వ్యక్తులు తుమ్మలచెరువు గ్రామానికి చేరుకున్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన అభ్యర్థులు వాటిని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చారని, గ్రామస్థులను బెదిరించారని ఆరోపించారు.మహిళలు, పురుషులు, చిన్నపిల్లలు అనే తేడా లేకుండా భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. ఈ ఘటనతో ఆందోళనకు గురైన గ్రామస్థులు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గ్రామంలోని రాములవారి ఆలయం వద్ద సమావేశమై ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్లు మహబూబ్ వలి తెలిపారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనే హక్కును కాలరాయడం దారుణమని, అధికారాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం సరికాదని మండిపడ్డారు.

క్లస్టర్ పాఠశాల వద్ద గ్రామస్థుల నిరసన..మరోవైపు, తుమ్మలచెరువు క్లస్టర్ ఉన్నత పాఠశాల వద్ద గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులను బెదిరించి, నామినేషన్ల ఉపసంహరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు తీసుకున్నారని బాధిత అభ్యర్థులు ఆరోపించారు. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని క్లస్టర్ ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా సమర్పిస్తామని గ్రామస్థులు వెల్లడించారు.అధికారులు స్పందించి న్యాయం చేయాలి..తుమ్మలచెరువులో చోటుచేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, కలెక్టర్ ఎం. విజయ సునీతకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులకు భద్రత కల్పించి, ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనే వాతావరణం కల్పించాలని కోరారు.పంచాయతీ ఎన్నికల వేళ తుమ్మలచెరువులో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. గ్రామస్థుల ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి, వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

సముద్రంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారులు.. ముమ్మరంగా గాలింపు!..



నవంబర్ 24, :సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతానికి చెందిన ఆరుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ముమ్మ రంగా గాలింపు చర్యలు చే ట్టింది. మత్స్యకారులను సురక్షి తంగా స్వస్థలాలకు తీసుకు వచ్చేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకుం టున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అన్వేషణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.బాధిత కుటుంబాలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కాకినాడ జిల్లా ఉప్పాడలోని సుబ్బంపేట గ్రామానికి చెందిన గరికాని సింహాద్రికి సంబంధించిన బోటుతో పాటు మరో పడవ ఈ నెల 4వ తేదీన చేపల వేట కోసం ఒడిశాలోని పారాదీప్ వైపు బయలుదేరాయి. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం, పారాదీప్‌కు సుమారు 200 కిలోమీటర్ల దూరంలోని సముద్ర జలాల్లోకి వెళ్లాయి.రెండు పడవల్లో ఒకటి ఈ నెల 18వ తేదీన తిరిగి స్వస్థలానికి చేరుకోగా, మరో పడవ మాత్రం తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది.దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఈ నెల 19వ తేదీన కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు అదే రోజు రాత్రి కోస్ట్‌గార్డ్‌కు లేఖ రాసి, తక్షణమే గాలింపు చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో కాకినాడ, పారాదీప్ కోస్ట్‌గార్డ్ విభాగాలు, చెన్నైలోని సముద్ర రక్షణ సమన్వయ కేంద్రం సంయుక్తంగా అన్వేషణ ప్రారంభించాయి.

ఏపీకి మరోసారి వర్ష సూచన.. నాలుగు రోజుల పాటు వానలు!..

పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక..



ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 24,ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.ద్రోణి ప్రభావంతో మేఘావృతమైన వాతావరణం నెలకొనడంతో పాటు, పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాలు, పిడుగుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.

నారా లోకేష్‌కు తమిళనాడు మంత్రి కీర్తన కౌంటర్



మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలకు తమిళనాడు మంత్రి కీర్తన గట్టిగా బదులిచ్చారు. కేవలం అంకెల్లో కనిపించే పెట్టుబడుల కంటే, స్థానికులకు ఉపాధి కల్పించే నాణ్యమైన పెట్టుబడులకే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధిపై మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తమిళనాడు మంత్రి కీర్తన స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు. 'ఉద్యోగాలు లేని ఆర్థిక వృద్ధిని మేం వెంటాడటం లేదు. కేవలం పెట్టుబడుల సంఖ్య కంటే వాటి నాణ్యతకే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. యువతకు ఉపాధి కల్పించని వృద్ధి మాకు అవసరం లేదు'అని ఆమె పేర్కొన్నారు.రెండు పొరుగు రాష్ట్రాల మంత్రుల మధ్య పెట్టుబడులు, ఉపాధి కల్పన అంశాలపై సాగిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

టీఎంసీని వీడాలని ప్రణబ్ ముఖర్జీనే చెప్పారు..

సువేందు అధికారి సంచలన వ్యాఖ్యలు..



తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ను వీడి బీజేపీలో చేరాలని దివంగత మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ తనకు సూచించారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు. టీఎంసీలోనే కొనసాగితే ఓ ఉద్యోగిలా మిగిలిపోతావని, సొంతంగా ఎదగాలను కుంటే నరేంద్ర మోదీతో కలిసి ముందుకు సాగాలని ప్రణబ్ ముఖర్జీ తనకు సూచించినట్లు తెలిపారు. కోల్‌కతాలో తాజాగా జరిగిన 'ది ఎకనామిక్ టైమ్స్ బెంగాల్ అసెండ్స్' కార్యక్రమంలో సువేందు అధికారి ఈ విషయాలను వెల్లడించారు 'ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఉన్న సమయంలో నేను ఆయనను కలిశాను. ఆ సందర్భంగా ప్రణబ్ నాకు కొన్ని కీలక సూచనలు చేశారు. టీఎంసీలోనే కొనసాగితే ఓ ఉద్యోగిలా ఉండిపోతావని, రాజకీయంగా సొంత గుర్తింపు తెచ్చుకోవాలనుకుంటే మోదీతో కలిసి ముందుకు వెళ్లాలని నాకు చెప్పారు. ప్రణబ్ ముఖర్జీ నాకు ఒక మార్గదర్శకుడు. ఆయన సలహాను నేను పాటించాను. ప్రణబ్ ముఖర్జీ ఇప్పుడు మన మధ్య లేరు. ఈ అంశంపై మరిన్ని వివరాలు చెబితే వివాదం తలెత్తే అవకాశం ఉంది' అని సువేందు పేర్కొన్నారుటీఎంసీ పనితీరుపై ప్రణబ్ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలను కూడా సువేందు అధికారి గుర్తుచేసుకున్నారు

టీఎంసీని మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఆధిపత్యంలో నడిచే సంస్థగా ప్రణబ్ అభివర్ణించినట్లు తెలిపారు. వాళ్లిద్దరూ కలిసి పార్టీని ఒక ప్రైవేటు కంపెనీ తరహాలో నడుపుతున్నారని ప్రణబ్ చెప్పినట్లు సువేందు వివరించారు. ప్రణబ్ మాటల్లోని విషయాన్ని అర్థం చేసుకుని టీఎంసీ నుంచి బయటకు వచ్చానని సువేందు పేర్కొన్నారు.

అక్కడి నుంచే పోటీ.. ఆ నియోజకవర్గమే ఎందుకు?

నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్ చేతిలో ఓటమి ఎదుర్కొన్న కల్వకుంట్ల కవిత ఈసారి బోధన్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్‌లో బీజేపీ బలం, బీఆర్ఎస్ నేతలతో విభేదాల నేపథ్యంలో నియోజకవర్గం మార్చుకున్నట్లు సమాచారం. బోధన్‌లో బీఆర్ఎస్ బలంగా ఉన్నా, ప్రస్తుత ఎమ్మెల్యే షకీల్‌పై వ్యతిరేకత ఉండటంతో అక్కడ గెలుపుపై కవిత ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. దీఎ:ూా.చీ.ఖబఝుతీ । 25 చీశీజ 2026 4:42ూావీ ూష్ఝుతీవ: అక్కడి నుంచే పోటీ.. ఆ నియోజకవర్గమే ఎందుకు? కవిత నిర్ణయం వెనుక అసలు కథేంటి? కల్వకుంట్ల కవితకు నిజామాబాద్ తొలిసారి కలిసివచ్చింది..మలి సారి ఓడించేసింది. అక్కడ బీజేపీ నుంచి పోటీచేసిన ధర్మపురి అరవింద్ గెలిచి ఎంపీ అయిపోయాడు.ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీగా కవిత పోటీచేస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఆమె బరిని మార్చుకుంది. ఎందుకు మార్చుకుంది? కొత్త నియోజకవర్గంగా 'బోధన్' ను ఎందుకు ఎంచుకుందన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కల్వకుంట్ల కవిత నియోజకవర్గ మార్పు వెనుక పెద్ద కథే ఉంది. బీఆర్ఎస్ నుంచి తొలిసారి ఈజీగా గెలిచిన కవితకు నాడు బీఆర్ఎస్ క్యాడర్ అండగా నిలిచింది. కానీ మలి సారి ఆమెకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే వెన్నుపోటు పొడిచారని..నిజామాబాద్, జగిత్యాల జిల్లాల బీఆర్ఎస్ నేతలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడేలా చేసి అక్కడ ధర్మపురి అరవింద్ ను గెలిపించేసి కవితను కావాలనే ఓడించారని కవితనే స్వయంగా ఆరోపించింది. అప్పటినుంచే నిజామాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ కవిత సంచలన ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని అయితే దుమ్మెత్తిపోసింది. ూశ్రీంశీ =ఝుఎ – బంగారం కొనాలనుకునే వారికి గుడ్ న్యూస్.. భారీగా తగ్గిన ధరలు! అయితే నిజామాబాద్ లో బలమైన ధర్మపురి అరవింద్ ఉండడం..జగిత్యాల పరిధిలో బీఆర్ఎస్ ప్రాబల్యం అంతగా లేకపోవడం.. కవిత పరపతి పెద్దగా ప్రాభవం చూపేలా లేకపోవడంతో కవిత తన నియోజకవర్గాన్ని మార్చుకున్నట్టు తెలుస్తోంది. పైగా ఆమె ఎంచుకున్న నియోజకవర్గం నిజామాబాద్ జిల్లా పరిధిలోనిదే.. కానీ అక్కడ ఎమ్మెల్యే షకీల్ పై తీవ్రమైన వ్యతిరేక ఉన్న నియోజకవర్గం. షకీల్ ను గెలిపిస్తే ఆయన అందుబాటులో ఉండక హైదరాబాద్ లో ఉండడం.. ఇప్పటికే రెండు సార్లు గెలవడం.. పోటీచేసి గెలవచ్చని డిసైడ్ అయ్యి బోధన్ ను ఎంచుకున్నట్టు తెలుస్తోంది.

దెబ్బకి వెయ్యి మంది కోటీశ్వరులయ్యారు : సీఈఓ మూడు టిప్స్

ఏఐ కంపెనీ సెరెబ్రాస్ ఐపీఓ తర్వాత 1,000 మందికి పైగా ఉద్యోగులు కోటీశ్వరులయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా సీఈఓ ఆండ్రూ ఫెల్డ్‌మాన్ సౌర్సరీ విత్ మోలీ ఓ'షే' పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. ఐపీఓ రికార్డ్ స్థాయిలో సక్సెస్ అయిన ఫలితంగా ఉద్యోగులకు షేర్ల ద్వారా ఈ భారీ సంపద సమకూరింది. అయితే స్టాక్ మార్కెట్‌లోని రోజువారీ హెచ్చుతగ్గులను చూసి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. అంతేకాదు కంపెనీ షేర్ల ద్వారా అకస్మాత్తుగా భారీ సంపదను పొందిన ఉద్యోగులకు ఫెల్డ్‌మాన్ 3 ముఖ్యమైన ఆర్థిక సలహాలు ఇచ్చారు.బ్లూంబెర్గ్ నివేదిక ప్రకారం దశాబ్దం క్రితం సహ-స్థాపించిన సెమీకండక్టర్ స్టార్టప్ సెరెబ్రాస్ సిస్టమ్స్, స్టాక్ మార్కెట్ అరంగేట్రం తర్వాత భారీ విజయం సాధించింది. సుమారు 21.7 బిలియన్ల డాలర్ల విలువైన ఈ సంస్థ మే నెలలో ద్వారా 5.55 బిలియన్ డాలర్లను సమీకరించింది. ఆండ్రూ ఫెల్డ్‌మన్ కూడా ప్రపంచంలోని ఏఐ బిలియనీర్ల సరసన చేరారు.

ఆండ్రా ఫెల్డ్‌మాన్ మూడు సూచనలు

పెట్టుబడులను విభజించుకోండి (ణఅజవతీంఅటఎ ×అజవర్ఎవఱ్ం): కంపెనీపై నమ్మకంతో లేదా ఇంకా లాభాలు వస్తాయనే ఆశతో మొత్తం సంపదను ఒకే కంపెనీ షేర్లలో ఉంచుకోవడం సరికాదు. ప్రొఫెషనల్ ఇన్వెస్టర్ల తరహాలోనే, కొంత వాటాను విక్రయించి ఇతర రంగాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా రిస్క్ తగ్గించుకోవాలిఆర్థిక నిర్ణయాల్లో తొందరపడవద్దు : చేతికి భారీగా డబ్బు రాగానే సలహాలు ఇచ్చేవారు ఎక్కువవుతారు. వెంటనే ఏదో ఒక స్కీమ్‌లో పెట్టుబడి పెట్టేయకుండా, కొంతకాలం పాటు మనీ మార్కెట్ అకౌంట్ల వంటి తక్కువ రిస్క్ ఉన్న మార్గాల్లో ఆ డబ్బును ఉంచి, మీ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్నాకే నిర్ణయాలు తీసుకోవాలి.జీవిత ప్రాధాన్యతలను సమీక్షించుకోండి: అకస్మాత్తుగా వచ్చిన సంపద జీవితంలో మీకు ఏది ముఖ్యమో ఆలోచించుకునే అవకాశాన్ని ఇస్తుంది. తాను మొదటిసారి భారీగా సంపాదించినప్పుడు ముందుగా తన ఇంటి అప్పు తీర్చేశానని ఫెల్డ్‌మాన్ గుర్తుచేసుకు న్నారు. డబ్బు అనేది ఒత్తిడిని పెంచేదిగా కాకుండా, జీవితాన్ని మరింత మెరుగుపరిచేదిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

స్టాన్‌ఫోర్డ్ క్యాంపస్ నుండి సిలికాన్ వ్యాలీ వరకు

56 ఏళ్ల ఫెల్డ్‌మాన్ విజయ ప్రస్థానం మొదటినుంచీ సక్సెస్‌బాటలోనే నడించింది. ఆయన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో పెరిగారు. అతని తల్లిదండ్రులిద్దరూ అక్కడ ప్రొఫెసర్లుగా పనిచేశారు. మొదట్లో విద్యా వృత్తిని చేపట్టాలని భావించి నప్పటికీ, బిజినెస్ స్కూల్ పూర్తి చేశాక చివరికి వ్యాపారం వైపు మళ్లారు.ఒక హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్ స్టార్టప్‌లో



ఇంజనీరింగ్ విభాగేతర ఉద్యోగిగా చేరడం ఫెల్డ్‌మాన్ జీవితంలో పెద్ద మలుపు. ఆయన ఇంకా ఇరవైలలోనే ఉన్నప్పుడు, సుమారు 18 నెలల తర్వాత ఈ కంపెనీ 280 మిలియన్ డాలర్లకు అమ్ముడైంది. ఆ తర్వాత రివర్‌స్టోన్ నెట్‌వర్క్స్‌ను ప్రారంభించడంలో సహాయ పడ్డారు. 2000వ సంవత్సరంలో ఇంటర్నెట్-యుగ నెట్‌వర్కింగ్ వ్యాప్తి , చాట్‌జీపీటీ విజృంభణ సెరెబ్రాస్ తలరాతనుమార్చివేసింది.

2022 చివరలో చాట్‌జీపీటీ ప్రారంభమైనప్పటి నుండి ఏఐ కంప్యూటింగ్ శక్తికి పెరుగుతున్న డిమాండ్ వల్ల ఈ కంపెనీ ఒక రేంజ్‌లో లాభపడింది. ఈ చాట్‌జీపీటీ ప్రపంచవ్యాప్తంగా హార్డ్‌వేర్ ఆర్థిక వ్యవస్థను మార్చివేసింది.

మరి చంద్రబాబు ఎన్నిసార్లు హైదరాబాద్‌కు వెళ్లారు?

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై 'ఈనాడు'లో ఈరోజు వచ్చిన వార్తపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ఈనాడు అలియాస్ రోతనాడు అనే రోత పత్రికను ఆనాడు రామోజీ నడిపేవారని, ఇప్పుడు వాళ్ల కొడుకు రోత కిరణ్ నడుపుతున్నార"ని ధ్వజమెత్తారు. బెంగళూరు నుంచి తాడేపల్లికి వందోసారి వైఎస్ జగన్ వచ్చారంటూ 'ఈనాడు'లో వచ్చిన వార్తపై ఆయన స్పందించారు.

రేపు పొద్దున పెట్టాల్సిన హెడ్డింగ్ ఇదే..

కిరణ్ కడుపుకి అన్నమే తింటుంటే.. రేపు పొద్దున ఆయన పెట్టాల్సిన హెడ్డింగ్ ఇదేనంటూ కారుమూరి వెంకటరెడ్డి ఓ సూచన చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సకల శాఖల విధ్వంస మంత్రి నారా లోకేశ్.. ఈ 30 నెలల్లో ఎన్నిసార్లు హైదరాబాద్ కు వచ్చారు? ఎన్నిసార్లు హైదరాబాద్ నుంచి కరకట్టకు పోయారు? లేదంటే ఆంధ్రప్రదేశ్‌కు పోయారు? వాళ్లు వైఎస్ జగన్ కంటే ఎక్కువ సార్లు హైదరాబాద్ వెళ్లారు కదా? వైఎస్ జగన్ శాశ్వత నివాసం తాడేపల్లి.

ఆయన తాడేపల్లి నుంచి బెంగళూరుకు వెళ్లారు. బెంగళూరు నుంచి మళ్లీ శాశ్వత నివాసం తాడేపల్లికి వస్తున్నారు. కానీ మీ శాశ్వత నివాసాలు ఎక్కడ? ఇదే రోత కిరణ్, రామోజీరావుది రాష్ట్ర పండగగా లేదంటే.. నాన్న దినాన్ని రాష్ట్ర దినంగా నిర్వహించాలన్న ఈ ప్రభుత్వం కోసం నువ్వు ఈ వార్తలు రాశావు కదా. నేను అడుగుతున్నా.

చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడ ఉండాలి? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండాలి. ఆ కరకట్టలో ఉన్న ఇంట్లో ఉండాలి. మరి వారం వారం చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నాడు? వారం వారం నారా లోకేశ్ ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నాడు? పొద్దున వచ్చి సాయంత్రానికి పవన్ కల్యాణ్ ఎందుకు వెళ్లిపోతున్నాడు? 30 ఇంటూ నాలుగు వారాలు వేస్తే.. మరి 120 సార్లు చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు వెళ్లారు" అని ధ్వజమెత్తారు.

అన్ని సార్లు హైదరాబాద్ వెళ్లారు..

పవన్ 150 సార్లు హైదరాబాద్ వెళ్లాడని, నారా లోకేశ్ 150 సార్లు హైదరాబాద్ వెళ్లాడని మరి ఎందుకు ఆ వార్తను కిరణ్ రాయించలేదని కారుమూరి ప్రశ్నించారు. "నువ్వు మరి కడుపుకి అన్నం తింటే ఈ వార్త రాయాలి కదా? బెంగళూరు నుంచి వందోసారి అని రాసినప్పుడు. హైదరాబాద్ నుంచి కరకట్టకు 120వ సారి వచ్చారు చంద్రబాబు. మాదాపూర్ నుంచి మంగళగిరికి పవన్ 150వ సారి వచ్చారు. నారా లోకేశ్ 150వ సారి హైదరాబాద్ నుంచి ఉండవల్లి వచ్చాడు. లేదంటే హైదరాబాద్ 150వ సారి పోయాడు. మరి మీ మంత్రులు పబ్బుల్లో ఉండే మంత్రుల గురించి రాయాలి కదా?? నేను చెప్పనా? ఏ



మంత్రులు ఎక్కడెక్కడ ఏ హోటల్లో ఉంటున్నారు హైదరాబాద్‌లో? వీకెండ్ వస్తే హైదరాబాద్‌లో మంత్రులు ఏమేం చేస్తున్నారు చెప్పమంటావా? నేను చెబితే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరువు పోయిద్ది. మీకంటే ఎటు సిగ్గు శరం ఏంటో లేదు. రాష్ట్రం పరువు అన్నది ఒకటి ఏడ్చింది కదా? అందుకని చెప్పలేం. వార్త రాస్తావా వందోసారి అని. నువ్వు నిజంగా కడుపుకి అన్నం తింటే.. మనిషి పుటక పుట్టుండుంటే రాయి. చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు 30 నెలల్లో ఎన్నిసార్లు వచ్చాడో రాయి. ప్రతి వారం వీళ్లు ఉండేది ఇక్కడే. జగన్ మీద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద పిచ్చి పిచ్చి రాతలు రాస్తే ఇలానే మాట్లాడుతాం. ఇంకా ఇంకా మాట్లాడుతాం. సో ఒళ్లు జాగ్రత్తగా.. నోరు జాగ్రత్తగా.. కలం జాగ్రత్తగా పెట్టుకొని రాయకపోతే మీ గురించి ఇంకా ఇంకా మాట్లాడతాం.

జగనే కాంగ్రెస్‌కి వెన్నుపోటు దారుడు

ఢిల్లీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ూా జ్ఝీస్త్రుఅ వీశీష్ట్రుఅ =వఎఎఎ) పరివర్తన రాజనీతి పార్టీ (ూఛా) అధ్యక్షుడు, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి (ఎఱయ్యిఎ ూఘఱ =వఎఎఎ) సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ఆత్మ గౌరవానికి భంగం కలగడంతోనే వైసీపీని, తన రాజ్యసభను వదిలిపెట్టానని స్పష్టం చేశారు. ఈరోజు (బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడారు. తనను వెన్నుపోటు దారుడని జగన్ అండ్ కో అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగనే కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు దారుడని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వైఎస్సార్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసిందని ప్రస్తావించారు. వైఎస్సార్ చనిపోయిన తర్వాత జగన్ హస్తం పార్టీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. సీఎం పదవి ఇవ్వనందుకు కాంగ్రెస్‌కి జగన్ రాజీనామా చేశారని ఆగ్రహించారు. ఈ విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ తన ఆత్మకథ పుస్తకంలో ప్రస్తావించారని పేర్కొన్నారు.



కాంగ్రెస్‌ని జగన్ ఒత్తిడి చేశారు..

ముఖ్యమంత్రి పదవి కోసం హస్తం పార్టీని జగన్ ఒత్తిడి చేశారని విజయసాయిరెడ్డి విరుచుకుపడ్డారు. జగన్ ఎలా రాజీనామా చేశారో తాను అలానే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. తాను ఎలా ఆయనకు వెన్నుపోటు పొడిచేవాడిని అవుతానని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబానికి 40 ఏళ్లు సేవా చేశానని ప్రస్తావించారు. జగన్‌తో పాటు తాను కూడా ఏడాది పాటు జైల్లో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన త్యాగం, పని వల్లే తనకు వైసీపీలో పదవి ఇచ్చారని స్పష్టం చేశారు. అన్నివర్గాలకు తమ పార్టీలో అవకాశం ఉంటుందని మాటిచ్చారు. తమ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజికవర్గాలకు అవకాశం కల్పిస్తానని భరోసా కల్పించారు. ఏపీలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా పరివర్తన రాజనీతి పార్టీ ఉంటుందని తెలిపారు. ఆంధ్రకు మూడో ఆల్టర్నేటివ్ పార్టీ అవసరమని తెలిపారు. రెండు రాజకీయ కుటుంబాలు, రాష్ట్రంలో పార్టీలను నడుపుతున్నాయని అన్నారు. ఒకరు ఒక సామాజికవర్గానికి చెందిన వారని.. మరొకరు క్రిస్టియన్‌కి చెందినవారని చెప్పారు. తమ పార్టీలో యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు.

వైసీపీలో ఏం జరుగుతుందనేది జగన్‌కి తెలీయదు..

వైసీపీలో ఏం జరుగుతుందనేది జగన్‌కి తెలీయదని విజయసాయిరెడ్డి అన్నారు. ఆ పార్టీలో తనను వివక్షకు గురిచేశారని ధ్వజమెత్తారు. కేంద్రానికి, రాష్ట్రానికి అనుసంధాన కర్తగా తాను వైసీపీ హయాంలో వ్యవహారించానని తెలిపారు. అప్పుడు రాష్ట్ర పాలనలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. తనను వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి రిపోర్ట్ చేయమనడం అవమానంగా భావించానని అన్నారు. తనను వైసీపీ నుంచి బయటకు వెళ్లే దారి, పరిస్థితులు వాళ్లే కల్పించారని ఆగ్రహించారు. ఇవన్నీ జగన్‌కి తెలుసా అని ప్రశ్నించారు.

తనకు ఇష్టం లేకపోయినా నెల్లూరులో ఎందుకు పోటీ చేయించారని నిలదీశారు. 2023 చివరిలో కేంద్ర బీజేపీ నేతలను తాను అపాయింట్‌మెంట్లు అడిగానని సాకుగా చూపి.. తనను వైసీపీలో కీలక బాధ్యతల నుంచి తప్పించారని ధ్వజమెత్తారు. డిసెంబరు 3వ తేదీ తర్వాత తన పార్టీలో చేరికల గురించి తెలుస్తాయని అన్నారు. వైసీపీలో ఇంకా అసంతృప్తులు ఉన్నారని చెప్పుకొచ్చారు. వైసీపీకి మనుగడ ఉందా లేదా అనేది ప్రజలు నిర్ణయిస్తారని తెలిపారు.

ఫ్లిప్‌కార్ట్ సీఈవో రాజీనామా

11 ఏండ్ల ప్రయాణానికి ముగింపు



వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కల్యాణ్ కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేశారు. భారతదేశపు అత్యంత విజయవంతమైన స్వదేశీ ఇ-కామర్స్ కంపెనీలలో ఒకటైన ఈ సంస్థకు దశాబ్దకాలంగా సారథ్యం వహించిన ఆయన ప్రస్థానం ముసిందని బుధవారం సంస్థ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఆయన డిసెంబర్ 4, 2026న తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు. దీనితో ఫ్లిప్‌కార్ట్‌లో ఆయన 11 ఏళ్లకు పైగా సాగిన సుదీర్ఘ ప్రస్థానానికి తెరపడనుంది. కొత్త సీఈఓను నియమించే వరకు, చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీపీటీవో) బాలాజీ త్యాగరాజన్ ఫ్లిప్‌కార్ట్ బోర్డు సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. 2018లో ఫ్లిప్‌కార్ట్‌కు సీఈవో అయిన కల్యాణ్ కృష్ణమూర్తి ప్రత్యర్థి సంస్థలైన మీషో, అమెజాన్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికి ఫ్లిప్‌కార్ట్ స్థిరంగా నిలపడంలో కీలక పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా జెన్‌జీ కస్టమర్లను ఆకట్టుకోవడంలో కల్యాణ్ కృష్ణమూర్తి విశేషంగా కృషి చేశారని చెప్తారు. అలాగే ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టి జెప్టో, బ్లింకిట్ కు పోటీగా ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ ను తీసుకురావడంపై దృష్టి పెట్టారు.కాగా, కల్యాణ్ కృష్ణమూర్తి రాజీనామాకు గల కచ్చితమైన కారణాలను సంస్థ వెల్లడించలేదు. అయితే, ఫ్లిప్‌కార్ట్ ఐపీఓ (ప్రారూ) జాప్యం, ఇటీవలి కాలంలో పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నిష్క్రమణ, ఉద్యోగుల ఈఎస్‌ఓపీ విధానాలపై నెలకొన్న అనిశ్చితి వంటి పరిస్థితుల నడుమ ఈ కీలక మార్పు చోటుచేసుకుందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి

బంగారు రుణాలకు బకాయిల సెగ

- ఆరు నెలల్లో దాదాపు రెట్టింపైన ఎన్‌పీఏలు
- జాగ్రత్తగా రుణాలివ్వాలని ఎన్‌బీఎఫ్‌సీలకు ఆర్బీఐ సూచన



న్యూఢిల్లీ, నవంబర్ 24 : బంగారం రుణాలకు బకాయిల సెగ గట్టిగానే తాకుతున్నది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న తాకట్టు బంగారు రుణాల విభాగంలో వసూళ్ల ఒత్తిడి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2026 మార్చితో ముగిసేనాటికి 0.16 శాతంగా ఉన్న బంగారు రుణాల్లో నిరర్థక ఆస్తుల విలువ 2026 ఆగస్టు చివరి నాటికి 0.30 శాతానికి చేరిందని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ తాజాగా వెల్లడించింది. బంగారం ధరలు భారీగా తగ్గడం, రుణగ్రహీతలపై అప్పుల భారం పెరగడం, రుణ నిబంధనల్లో మార్పులు రావడం వల్ల రుణదాతలకు కొత్త సవాళ్లు ఎదురొవ్వాల్సి వస్తున్నదని పేర్కొంది.దీంతో దూకుడుగా రుణాలివ్వొద్దని, బంగారు రుణాల పోర్ట్‌ఫోలియోలను మరింత జాగ్రత్తగా పరిశీలించాలని రిజర్వ్ బ్యాంక్..నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల హెచ్చరించింది. ఎన్‌బీఎఫ్‌సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో జరిగిన సమావేశంలో బంగారం ధరలు పడిపోవడంతో లోన్ టు వాల్యూ(ఎల్‌టీవీ) నిష్పత్తులు పెరగడం, తాకట్టు రక్షణ తగ్గడంపై ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం.

ఎల్‌టీవీ అంటే తాకట్టుగా పెట్టిన బంగారం విలువతో పోలిస్తే ఇచ్చే రుణం నిష్పత్తి. వేగంగా పెరిగిన రుణాల నేపథ్యంలో ఆర్బీఐ ఈ జాగ్రత్త సూచనలు చేసింది. బంగారు నగలపై ఉన్న బకాయి రుణాలు 2026 సెప్టెంబర్‌లో ఏడాది ప్రాతిపదికన 66 శాతం పెరిగి రూ.3.74 లక్షల కోట్లకు చేరాయని సెంట్రల్ బ్యాంక్ గణాంకాలు వెల్లడించాయి. ఇది 2025 సెప్టెంబర్‌లో రూ.2.25 లక్షల కోట్లు, 2024 సెప్టెంబర్‌లో రూ.1.50 లక్షల కోట్లుగా ఉన్నాయి.

అధిక రుణ ఖాతాలే కారణం

బహుళ బంగారు రుణ ఖాతాలు ఉన్న రుణగ్రహీతలు వాయిదాల చెల్లింపుల్లో ఆలస్యాలకు ప్రధాన కారణమని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ గుర్తించింది. ఇప్పటికే ఉన్న అప్పుల బాధ్యతలు తీర్చడంలో ఇబ్బంది పడుతున్న వారికి కూడా బంగారం తాకట్టుపై రుణాలు వెళ్తుండటంపై రంగంలోని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రుణాల వసూళ్ల నాణ్యతలో వచ్చిన క్షీణతలో ఎక్కువ భాగం సవరించిన నియంత్రణ నిబంధనలకు రుణగ్రహీతలు అలవాటు పడుతున్న ప్రక్రియ వల్లేనని కూడా సంస్థ పేర్కొన్నది. బంగారు రుణాల వృద్ధి బలంగానే కొనసాగుతున్నప్పటికీ, పెరుగుతున్న బకాయిలు, ఒకే వ్యక్తి పలుచోట్ల రుణాలు తీసుకోవడం, బంగారం ధరల్లో ఒడిదుడుకులు మరింత నిశిత పర్యవేక్షణ అవసరాన్ని సూచిస్తున్నాయి. ప్రస్తుతం కనిపిస్తున్న చెల్లింపుల ఒత్తిడి తాత్కాలికమేనా లేక అధిక రుణ నష్టాలకు దారితీస్తుందా అన్నది కీలక ప్రశ్నగా మారింది.దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర జనవరిలో సుమారు రూ.1.80 లక్షల గరిష్ఠం నుంచి 30 శాతానికిపైగా తగ్గి దాదాపు రూ.1.25 లక్షలకు పడిపోయింది. బంగారం ధరలు తగ్గితే రుణదాతల ఎల్‌టీవీ నిష్పత్తి పెరుగుతుంది. రుణ చెల్లింపులు ఆగిపోయినప్పుడు నష్టాలను భరించేందుకు తాకట్టుపై ఉండే రక్షణ కూడా తగ్గే అవకాశం ఉన్నది.

సంప్రదాయంగా గడువు చివర ఒకేసారి చెల్లించే రీపేమెంట్లకు బదులు, నిర్ణీత వ్యవధులకు వడ్డీ చెల్లింపులు, ఈఎంఐ ఆధారిత రుణ ఉత్పత్తులు రావడం కూడా కొందరు రుణగ్రహీతలకు సర్దుబాటు సమస్యలు ఎదురొవ్వాల్సి వస్తున్నది.

అధిక ప్రాతిపదిక, మందగించిన డిమాండ్, బంగారం ధరల తగ్గుదల కారణంగా బంగారు రుణాల నిర్వహణలోని ఆస్తుల ఏయూఎం వృద్ధి 2026-27 ఆర్థిక సంవత్సరంలో 40 శాతానికి తగ్గవచ్చని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. 2025-26లో ఈ వృద్ధి 78 శాతంగా ఉన్నదని తెలిపింది.

పగలు, రాత్రిని బట్టి చర్మాన్ని భిన్నంగా సంరక్షించాల్సిందే.. ఎందుకంటే..?



మన చర్మం పగలు, రాత్రి ఒకే విధంగా పనిచేయదు. శరీరానికి నిద్ర, మెలకువ సమయాలను నియంత్రించే జీవ గడియారం ఉన్నట్లే చర్మానికీ 24 గంటల సహజ జీవ చక్రం ఉంటుంది. దీనినే సర్కేడియన్ రిథమ్ అంటారు. ఈ చక్రం చర్మం రక్షణ సామర్థ్యం, తేమను నిలుపుకోవడం, కణాల పునరుద్ధరణ, మరమ్మత్తు ప్రక్రియలను ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులను అర్థం చేసుకుని ఉదయం, రాత్రి వేళలకు అనుగుణంగా చర్మ సంరక్షణ పద్ధతులను పాటిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పగటిపూట చర్మం ప్రధానంగా బయటి వాతావరణ ప్రభావాల నుంచి తనను తాను రక్షించుకోవడంపై దృష్టి పెడుతుంది. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు, వాయు కాలుష్యం, దుమ్ము, నీలి కాంతి, ఉష్ణోగ్రతల్లో మార్పులు చర్మంపై ప్రభావం చూపుతాయి. వీటి వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి. ఫలితంగా చర్మ రక్షణ పొర బలహీనపడడం, వయసు పైబడినట్లు కనిపించడం, చర్మం రంగులో అసమానతలు, నిస్తేజం వంటి సమస్యలు వస్తాయి.

ఉదయం చర్మ సంరక్షణ ఇలా..అందువల్ల ఉదయం చర్మ సంరక్షణలో రక్షణ, తేమ అందించడం ప్రధాన లక్ష్యాలుగా ఉండాలి. గాలిక్ యాసిడ్, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. నియాసినమైడ్ చర్మ రక్షణ పొరను బలోపేతం చేయడంతో పాటు రంగులో అసమానతలను తగ్గించేందుకు తోడ్పడుతుంది. హైలురోనిక్ యాసిడ్ చర్మంలో తేమను నిలుపుకోవడానికి ఉపయోగపడుతుంది. ఉదయం ముందుగా మృదువైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకుని, యాంటీఆక్సిడెంట్లు ఉన్న సీరమ్, మాయిశ్చరైజర్ రాసుకోవాలి. చివరిగా అన్ని రకాల అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణనిచ్చే సన్‌స్క్రీన్ ను తప్పనిసరిగా ఉపయోగించాలి. యాంటీఆక్సిడెంట్లు సన్‌స్క్రీన్‌కు అదనపు రక్షణ మాత్రమేనని, దానికి ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి.

రాత్రివేళ ఏం చేయాలి..?

సాయంత్రం తర్వాత చర్మం పనితీరులో మార్పులు చోటుచేసుకుంటాయి. రాత్రివేళ కణాల మరమ్మత్తు, పునరుద్ధరణ ప్రక్రియలు చురుగ్గా సాగుతాయి. ఈ సమయంలో చర్మ రక్షణ పొర పనితీరు, ఇతర పదార్థాలను గ్రహించే సామర్థ్యం, తేమ కోల్పోయే విధానం కూడా మారుతాయి. అందుకే రాత్రి చర్మ సంరక్షణలో తేమను తిరిగి అందించడం, రక్షణ పొరను బలోపేతం చేయడం, మంట లేదా చికాకును తగ్గించడం ముఖ్యం.

ఏమేం పదార్థాలు సహాయం చేస్తాయి..

ప్రో విటమిన్ బి5గా పిలిచే పాంథెనాల్ చర్మానికి తేమను అందించడంతోపాటు రక్షణ పొర మరమ్మత్తుకు సహాయపడుతుంది. సెంటెల్లా ఆసియాటికా చర్మపు చికాకును తగ్గించడంలో ఉపయోగపడుతుంది. బిఫిడా ఫెర్మెంట్ అనే పులియబెట్టిన పదార్థం కూడా చర్మ రక్షణ పొర ఆరోగ్యానికి తోడ్పడుతుంది. గాలిక్ యాసిడ్, విటమిన్ ఇ పగటిపూట పేరుకుపోయిన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సహాయపడతాయి. రాత్రి పడుకునే ముందు సన్‌స్క్రీన్, మేకప్, చెమట, దుమ్ము, కాలుష్యాన్ని తొలగించేలా ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత తేమను అందించే సీరమ్, చర్మ రక్షణ పొరను బలోపేతం చేసే పదార్థాలున్న మాయిశ్చరైజర్ ఉపయోగించవచ్చు. ఉదయం చర్మాన్ని బయటి ప్రభావాల నుంచి రక్షించడం, తేమను అందించడం ముఖ్యం. రాత్రివేళ చర్మం సహజ మరమ్మత్తు ప్రక్రియలకు తోడ్పడేలా సంరక్షణ తీసుకోవాలి. ఏ పదార్థాలను ఉపయోగిస్తున్నామన్నదే కాకుండా, వాటిని ఏ సమయంలో ఉపయోగిస్తున్నామన్నది కూడా చర్మ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

దేశంలో గర్భిణుల్లో పెరుగుతున్న విటమిన్ బి1 లోపం..



ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో గర్భిణులు, పాలిచ్చే తల్లుల్లో విటమిన్ బి1 (థయామిన్) లోపం మళ్లీ ఆందోళన కలిగిస్తోంది. అసోంలోని బరాక్ లోయ, త్రిపురలోని పరిసర జిల్లాల్లో నిర్వహించిన అధ్యయనంలో దాదాపు ఐదుగురిలో ఒకరికి థయామిన్ స్థాయిలు తగినంతగా లేవని పరిశోధకులు గుర్తించారు. తల్లులు, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

అధ్యయనంలో ఏం తేలింది..?హైదరాబాద్‌లోని భారత వైద్య పరిశోధనా మండలి -- జాతీయ పోషకాహార సంస్థ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. 2023-2024 మధ్యకాలంలో అసోంలోని బరాక్ లోయ, త్రిపురలోని పరిసర ప్రాంతాల్లోని 120 గ్రామాలకు చెందిన 1,083 మంది గర్భిణులు, పాలిచ్చే తల్లులను పరిశీలించారు. గతంలో ఈ ప్రాంతాల్లో బెరిబెరి వ్యాధి కేసులు నమోదైన నేపథ్యంలో థయామిన్ లోపం ఎంతమందిలో ఉందో, వారి ఆహారపు అలవాట్లు దీనిపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో అధ్యయనం చేశారు.

గర్భిణుల్లోనే లోపం ఎక్కువ..

రక్తంలోని థయామిన్ డైఫాస్ఫేట్ స్థాయిలను, ఎర్ర రక్తకణాల్లోని ఒక నిర్దిష్ట ఎంజైమ్ పనితీరును పరీక్షించడం ద్వారా థయామిన్ స్థితిని అంచనా వేశారు. రక్త పరీక్షల ప్రకారం 20.1 శాతం మందిలో థయామిన్ స్థాయిలు తగినంతగా లేవు. వీరిలో 4.9 శాతం మందికి లోపం ఉండగా, 15.2 శాతం మందిలో స్వల్ప స్థాయిలో లోపం కనిపించింది. మరో పరీక్షలోనూ 20.6 శాతం మందిలో థయామిన్ లోపం ఉన్నట్లు తేలింది. ఇందులో 8.5 శాతం మందికి తీవ్రమైన లోపం, 12.1 శాతం మందికి స్వల్ప లోపం ఉన్నట్లు గుర్తించారు. పాలిచ్చే తల్లులతో పోలిస్తే గర్భిణుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించింది.

థయామిన్ ఎందుకు కీలకం..శరీరంలో ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, నాడీ వ్యవస్థ సాధారణంగా పనిచేయడంలో థయామిన్ కీలక పాత్ర పోషిస్తుంది. దీని లోపం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పరిశోధకుల ప్రకారం, అధ్యయనంలో పాల్గొన్న మహిళలు ఎక్కువగా అన్నంతో కూడిన ఆహారాన్నే తీసుకుంటూ, ఇతర రకాల ఆహారాలను తక్కువగా తీసుకుంటున్నారు. నిల్వ ఉంచిన బియ్యం వాడడం, వండే ముందు బియ్యాన్ని పదేపదే కడగడం, వక్కలు నమలడం, ఉప్పు కలిపిన టీ తాగడం వంటి అలవాట్లు థయామిన్ లోపం ముప్పుతో సంబంధం కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఆర్థిక, సామాజిక ఇబ్బందులు కూడా ఈ ప్రమాదాన్ని పెంచుతున్నట్లు అధ్యయనం వెల్లడించింది.ఆహారంలో వైవిధ్యం పెంచడం, ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పోషకాహార స్థితిని క్రమం తప్పకుండా పరిశీలించడం, అవసరమైన వారికి సకాలంలో విటమిన్ బి1 అందించడం ముఖ్యమని పరిశోధకులు సూచించారు. అయితే ఈ అధ్యయనం గతంలో బెరిబెరి కేసులు నమోదైన ప్రాంతాల్లో మాత్రమే నిర్వహించినందున, దేశంలోని అన్ని ప్రాంతాల గర్భిణులు, పాలిచ్చే తల్లులకు ఈ ఫలితాలను వర్తింపజేయలేమని స్పష్టం చేశారు.

గర్భంతో ఉన్న మహిళల ద్వారా బిడ్డకు కూడా తట్టు వ్యాధి వస్తుందా..



గర్భిణులకు వచ్చే కొన్ని అంటువ్యాధులు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ముఖ్యంగా మీజిల్స్ (తట్టు) వైరస్ గర్భిణి నుంచి గర్భంలోని శిశువుకు వ్యాపిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అమెరికాలో ఇటీవల పుట్టుకతోనే మీజిల్స్ సోకిన శిశువుల కేసులు నమోదవుతుండడంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2025 ప్రారంభం నుంచి సెప్టెంబర్ చివరి వరకు అమెరికాలో ఇలాంటి 13 కేసులు నమోదైనట్లు ప్రాథమిక గణాంకాలు వెల్లడించాయి. గర్భిణుల్లో మీజిల్స్ సోకినట్లు నిర్ధారణ అయిన కేసులు కూడా 112 నమోదయ్యాయి. వీరిలో చాలామంది గతంలో టీకా తీసుకోనివారు లేదా వారి టీకా వివరాలు తెలియనివారు కావడం గమనార్హం.

ఎంఎంఆర్ టీకా ఉత్తమ మార్గం..

గతంలో మీజిల్స్ వ్యాప్తిని టీకాల ద్వారా చాలావరకు నియంత్రించగలిగారు. అయితే ఇటీవలి కాలంలో టీకాలపై అపోహలు, టీకాలు తీసుకునేవారి సంఖ్య తగ్గడం వల్ల వైరస్ మళ్లీ వ్యాప్తి చెందుతోందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గత 25 ఏళ్లలో మీజిల్స్ బారిన పడని, టీకాలు కూడా తీసుకోని ప్రసవ వయసులో ఉన్న మహిళల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. గర్భధారణకు ముందే మీజిల్స్, గవదబిళ్లలు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించే ఎంఎంఆర్ టీకా తీసుకోవడం ఉత్తమమైన నివారణ మార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

తల్లి శరీరంలో ఏర్పడే ప్రతిరక్షకాలు మాయ ద్వారా బిడ్డకు చేరి పుట్టిన తర్వాత కొన్ని నెలల పాటు రక్షణ కల్పిస్తాయి.

ఎప్పుడు టీకా తీసుకోకూడదు..?

అయితే గర్భధారణ సమయంలో ఎంఎంఆర్ టీకా తీసుకోకూడదు. టీకా తీసుకోని మహిళకు గర్భధారణ సమయంలో మీజిల్స్ సోకిన వ్యక్తితో పరిచయం ఏర్పడితే, ఆరు రోజుల్లోగా ప్రతిరక్షకాలు కలిగిన ప్రత్యేక చికిత్స అందించడం ద్వారా ఇన్ఫెక్షన్, దాని వల్ల వచ్చే సమస్యల ముప్పును తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రసవానికి కొద్దిరోజుల ముందు తల్లికి మీజిల్స్ సోకితే బిడ్డకు కూడా వ్యాధి సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి తల్లులకు పుట్టే శిశువుల్లో సుమారు 25 నుంచి 30 శాతం మందికి ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉంటుందని వైద్య నిపుణుల అంచనా.

లక్షణాలు ఎలా ఉంటాయి..?

గర్భంలో ఉన్నప్పుడే వైరస్ సోకి, పుట్టిన వెంటనే లక్షణాలు కనిపిస్తే దానిని పుట్టుకతో వచ్చే మీజిల్స్‌గా పరిగణిస్తారు. జ్వరం, కామెర్లు, చర్మంపై దద్దుర్లు ప్రధాన లక్షణాలు. తీవ్రమైన సందర్భాల్లో న్యుమోనియా, మెదడు వాపు వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఎస్ఎస్పీఈ అనే అరుదైన మెదడు వ్యాధి కూడా అభివృద్ధి చెందుతుంది. ఇది మీజిల్స్ ఇన్ఫెక్షన్ వచ్చిన చాలా సంవత్సరాల తర్వాత కనిపించి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది.



రెట్రో లుక్‌తో ఆకట్టుకుంటున్న అనుపమ అనుపమ పరమేశ్వరన్

రెట్రో లుక్‌తో ఆకట్టుకుంటున్న అనుపమ నేటితరం హీరోయిన్లు అంతా ట్రెండీ, మోడ్రన్ డ్రెస్సుల వెంట పరుగెడుతుంటే, అనుపమ పరమేశ్వరన్ మాత్రం పాత 90ల నాటి వింటేజ్ ఫ్యాషన్‌ను మళ్లీ గుర్తుచేస్తోంది. తన సహజమైన కర్లీ హెయిర్, పక్కింటి అమ్మాయిలా కనిపించే అప్పీల్‌కు పాతకాలపు స్టైల్‌ను జత చేయడం నిజంగా ఒక సరికొత్త ఆలోచనలా కనిపిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కలర్‌ఫుల్ డ్రెస్సులు, వింటేజ్ టచ్ : తాజాగా అనుపమ షేర్ చేసిన ఫోటోల్లో రెండు వేర్వేరు రెట్రో లుక్స్‌లో కనిపించింది. ఒక లుక్‌లో మల్టీ కలర్ వేవీ ప్యాటర్న్స్ ఉన్న హాల్టర్-నెక్ కుర్తా, షరారా సెట్ వేసుకుని తన కర్లీ హెయిర్‌తో చాలా స్టైలిష్‌గా పోజులిచ్చింది. మరో ఫోటోలో బంగారు అంచు ఉన్న పీచ్-పింక్ చీర కట్టుకుని, మెడలో ముత్యాల హారంతో అచ్చం పాతకాలం హీరోయిన్‌లా మెరిసిపోయింది. అతి తక్కువ నగలతో, చాలా సింపుల్‌గా కనిపిస్తూనే అందరినీ ఆకట్టుకుంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అనుపమ చాలా బిజీగా ఉంది. త్వరలోనే హిందీ సినిమాల్లోకి కూడా అడుగుపెట్టబోతోంది. ూశ్రీంశీ =ముఽ - చెంప వాచిపోయినా బామ్ రాసుకుని మరీ తన్నులు తిన్నాడు! మళ్లీ జతకట్టిన హిట్ పెయిర్.. భారీ బడ్జెట్‌తో 'భోగి': ఈ సినిమా కోసం శర్వానంద్ తన లుక్‌ను పూర్తిగా కొత్తగా మార్చుకోవడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇందులో అనుపమ పరమేశ్వరన్‌తో పాటు డింపుల్ హయాతి కూడా మరో హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి నటించిన 'శతమానం భవతి' పెద్ద హిట్ అయింది, ఇప్పుడు మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరూ కలిసి నటిస్తుండటం విశేషం.



సాయిపల్లవి నయా షేడ్.. ఇక కమర్షియల్ హీరోయిన్‌గా..!

ూఖఱూఖశ్రీశ్రీఖఱ। తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న తమిళ ముద్దుగుమ్మల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. ఓ వైపు డ్యాన్స్ మరోవైపు యాక్టింగ్‌తో అదరగొట్టేసే అతికొద్ది మంది హీరోయిన్లలో ఒకరు సాయిపల్లవి. ఇప్పటిదాకా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఇంప్రెస్ చేస్తూ క్లాస్ టచ్ ఇచ్చిన సాయిపల్లవి ఇక తనలో మాస్ యాంగిల్‌ను కూడా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.ఎమోషనల్ పర్‌ఫార్మెన్స్‌తో ఆడియన్స్‌ను కట్టిపడేసే ఈ బ్యూటీ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించి ఔరా అనిపిస్తోంది. ధనుష్ నటించిన ఓం మూవీలో ఏఎస్పీ నిత్యారెడ్డిగా అదిరిపోయే యాక్టింగ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఫీ మేల్ ఓరియెంటెడ్ సబ్జెక్టుల్లో కూడా మంచి మార్కులు కొట్టేసిన సాయిపల్లవి ఇక రూట్ మార్చేసి కమర్షియల్ హీరోయిన్‌గా మారేందుకు రెడీ అవుతుందని మూవీ లవర్స్, నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు.

ఇటీవలే రణ్‌బీర్ కపూర్‌తో కలిసి నటించిన రామాయణ సినిమా కూడా సాయిపల్లవి రేంజ్ పెరిగేలా చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఏడాది రామాయణ, ఓం సినిమాలతో ఇప్పటిదాకా ఓ లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క అన్నట్టుగా సాయిపల్లవి తన కెరీర్‌ను ప్లాన్ చేసుకుందన్న టాక్ జోరుగా నడుస్తోంది. ఇక రాబోయే రోజుల్లో సాయిపల్లవిని ఫీ మేల్ సెంట్రిక్ కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌లో చూసే అవకాశాలుపుష్కలంగా ఉన్నాయంటున్నారు సినీ జనాలు.

వరుసగా రెండో మ్యాచ్‌లో రెచ్చిపోయిన విజయ్ శంకర్



భారత? క్రికెట్‌లో 3ణ ప్లేయర్‌గా గుర్తింపు ఉన్న విజయ్ శంకర్ ఇటాలియా టీ10 లీగ్‌లో వరుసగా రెండో మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. ఈ లీగ్‌లో వెనిస్ లైవ్‌వైర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అతడు.. మిలన్ ఐకాన్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ (20 బంతుల్లో అజేయమైన 34 పరుగులు) ఆడి తన జట్టుకు విజయాన్నందించాడు. ఫలితంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు.విజయ్ శంకర్ తాజాగా అదే తరహా ప్రదర్శనను రిపీట్ చేశాడు. ఈసారి బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించి తన జట్టుకు విజయాన్నందించాడు. వరుసగా రెండో మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు.బ్రెసియా లయన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విజయ్ తొలుత బ్యాట్‌తో సత్తా చాటాడు. 19 బంతుల్లో 39 పరుగులు చేశాడు.

అనంతరం బౌలింగ్‌లోనూ రాణించి ఒక వికెట్ పడగొట్టాడు. విజయ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన కారణంగా వెనిస్ లైవ్‌వైర్స్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచింది.తొలుత ఈ టోర్నీలో ఆడే అవకాశం రాలేదు. శ్రీలంక బ్యాటర్ భానుక రాజపక్స తప్పుకోవడంతో అతడి స్థానంలో లేట్‌గా జట్టులోకి వచ్చాడు.

కెప్టెన్సీపై కీలక సంకేతమిచ్చిన ముంబై ఇండియన్స్



ప్రస్తుతం ఖాళీగా ఉన్న కెప్టెన్ పదవిపై ఫైవ్ టైమ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ కీలక సంకేతమిచ్చింది. ఇవాళ ఆ ఫ్రాంచైజీ పెట్టిన సోషల్ మీడియా పోస్టులో తదుపరి కెప్టెన్ రోహిత్ శర్మనే అని చెప్పకనే చెప్పింది. సదరు యానిమేటెడ్ పోస్టులో ఓ చేయి ముంబై ఇండియన్స్ క్యాప్‌ను పట్టుకుని కనిపించింది. ఈ పోస్టు చూసిన వారికి రోహిత్ శర్మనే తదుపరి కెప్టెన్ అని ఇట్టే అర్థమవుతుంది.

2020లో ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచనప్పుడు, సదరు పోస్ట్‌లో ఉన్నట్టుగానే రోహిత్ శర్మ క్యాప్‌ను పట్టుకుని ఉంటాడు. ఈ పోలికను షేర్ చేస్తూ హిట్‌మ్యాన్ అభిమానులు అతడే తదుపరి కెప్టెన్ అంటూ ప్రచారం మొదలుపెట్టారు. ఈ అంశం ప్రస్తుతం సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది.కాగా, ముంబై ఇండియన్స్ యాజమాన్యం 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాకు ఆ బాధ్యతలు అప్పజెప్పింది. తాజాగా హార్దిక్‌ను పంజాబ్ కింగ్స్‌కు ట్రేడ్ చేయడంతో ముంబై కెప్టెన్సీ స్థానం ఖాళీ అయింది.

ప్రస్తుత జట్టులో సీనియర్ రోహిత్ శర్మనే కావడంతో తిరిగి అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగ్గిస్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారానికి ముంబై ఇండియన్స్ తాజా పోస్ట్ మరింత ఊతమిచ్చింది. ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు గెలిచిన ఐదు ఐపీఎల్ టైటిళ్లూ రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే రావడం ఈ ప్రచారానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది.

ముంబై ఇండియన్స్ జట్టు: అర్ష్‌దీప్ సింగ్ (హార్దిక్ పాండ్యాకు బదులు), అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, జస్ప్రీత్ బుమ్రా, మిచెల్ సాంట్నర్, నమన్ ధీర్, క్వింటన్ డి కాక్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్, శార్దుల్ ఠాకూర్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, విల్ జాక్స్

న్జాడు రీల్ జోడీ.. నేడు రియల్ బంధువులు!



హమ్ సాథ్ సాథ్ హై' సినిమాలో సైఫ్ అలీ ఖాన్, కరిష్మా కపూర్ కలిసి డ్యాన్స్ చేసిన పాత వీడియోపై కరీనా కపూర్ స్పందించారు. తన భర్త, అక్క కలిసి నటించిన సన్నివేశాన్ని గుర్తుచేసుకుంటూ సరదా క్యాప్షన్ పెట్టారు. సూరజ్ బర్జాత్య సినిమాలంటే ఇష్టమని, ఆయుష్మాన్ ఖురానా, శర్వరీ నటించిన 'యే ప్రేమ్ మోల్ లియా' కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. ఈ సినిమా నవంబర్ 27న విడుదల కానుంది. దీఎ: ూతీఱఝఱ్ష్ట్ర ఖశీఱ్ష్ట్రుఎ। 25 చీశీఙ 2026 5:30ూవీ ూష్ట్రుతీవ: నాడు రీల్ జోడీ..నేడు రియల్ బంధువులు! సూరజ్ బర్జాత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఎన్నో కుటుంబ కథా చిత్రాలు హిందీ సినిమా చరిత్రలో ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చాయి. -హమ్ ఆప్కే హై కౌన్- నుంచి -హమ్ సాథ్ సాథ్ హై- వరకు ప్రతి సినిమాలోనూ ప్రత్యేకమైన ఆత్మీయత కనిపిస్తుంది. తాజాగా సూరజ్ నుంచి మరో ఫ్యామిలీ చిత్రం -యే ప్రేమ్ మోల్ లియా- విడుదలవుతున్న వేళ కరీనా కపూర్ ఖాన్ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బుధవారం ఉదయం నిద్రలేవగానే అక్క కరిష్మా కపూర్.. భర్త సైఫ్ అలీ ఖాన్ కలిసి నటించిన -హమ్ సాథ్ సాథ్ హై- చిత్రంలో ఓ వీడియోను చూసి సరదాగా స్పందించారు.ూశ్రీంశీ =ముఽ - చెంప వాచిపోయినా బామ్ రాసుకుని మరీ తన్నులు తిన్నాడు! ఆ సినిమాలో సైఫ్.. కరిష్మా కలిసి డ్యాన్స్ చేస్తూ కనిపించిన సన్నివేశాన్ని ప్రస్తావించారు.